పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
# మీడియా టుడే
మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 35 మంగళవారం 5-5-2026 పేజీలు 12 వేల 5/-

# దేశ రాజకీయాల్లో కొత్త దిశ

**- అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభంజనం**

**- కేరళలో కాంగ్రెస్ దూకుడు.. తమిళనాడులో టీవీకే సంచలనం**





**హైద్రాబాద్, మే 04 మీడియా టుడే**
దేశంలోని పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టమవడంతో రాజకీయ పటంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రతి రాష్ట్రంలో ఓటర్లు ఇచ్చిన తీర్పు వేర్వేరు రాజకీయ ధోరణులను ప్రతిబింబిస్తూ, అభివృద్ధి, మార్పు, ప్రత్యామ్నాయాల వైపు ప్రజలు మొగ్గుచూపినట్లు ఫలితాలు తెలియజేస్తున్నాయి. అస్సాం రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 126 స్థానాల్లో ఏకంగా 101 సీట్లు గెలుచుకుని పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ నాయకత్వంపై ప్రజలు మరోసారి విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కేవలం 21 స్థానాలకు పరిమితమవగా, ఇతరులు 4 స్థానాల్లో మాత్రమే గెలుపొందడం గమనార్హం. పుదుచ్చేరిలో కూడా బీజేపీ ఘన విజయాన్ని సాధించింది. మొత్తం 30 స్థానాల్లో 17 సీట్లు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ దిశగా అడుగులు వేసింది. అభివృద్ధి, స్థిరత్వం అంశాలపై ప్రజలు మద్దతు ఇవ్వడం ఈ ఫలితాల్లో కనిపిస్తోంది.కేరళలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 140 స్థానాల్లో 98 సీట్లు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. ఎల్డీఎఫ్ కూటమి 35 స్థానాలకు పరిమితమవగా, బీజేపీ 3 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ప్రజలు మార్పు కోరుకుంటూ కాంగ్రెస్ వైపు మొగ్గుచూపినట్లు స్పష్టమైంది. తమిళనాడులో తమిళగ వెట్రి కళగం పార్టీ సంచలన విజయాన్ని నమోదు చేసింది. పార్టీ అధినేత విజయ్ నాయకత్వంలో టీవీకే 234 స్థానాల్లో 110 సీట్లు గెలుచుకుని కొత్త రాజకీయ శక్తిగా ఎదిగింది. అన్నా డీఎంకే 53 స్థానాలతో రెండో స్థానంలో నిలిచింది. పశ్చిమ బెంగాల్లో బీజేపీ ఘన విజయం సాధించి 294లో 200 స్థానాలు గెలుచుకుంది. తృణమూల్ కాంగ్రెస్ 87 స్థానాలకు పరిమితమవగా, కాంగ్రెస్ కేవలం 2 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఈ ఫలితాలు దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు సంకేతాలుగా నిలుస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో అధికార పార్టీలపై విశ్వాసం కొనసాగగా, మరికొన్ని చోట్ల ప్రజలు స్పష్టమైన మార్పును కోరుకున్నారు. మొత్తం మీద, అభివృద్ధి, పారదర్శక పాలన, బలమైన నాయకత్వం వైపు ఓటర్లు మొగ్గుచూపినట్లు ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

## కాల్పుల ఘటన దుర్మార్గం..

**- 32 గంటలైనా నిందితులను పట్టుకోకపోవడం పోలీసుల, ప్రభుత్వ వైఫల్యం**

**- బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు**



**కరీంనగర్ టౌన్, మే 4 మీడియా టుడే**
కరీంనగర్‌లో ఆదివారం జరిగిన కాల్పుల ఘటనను దురదృష్టకర ఘటన అని చెప్పి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని, ఇది దుర్మార్గమని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. కాల్పుల్లో గాయపడి చికిత్స పొందుతున్న పీఎంజే జ్యువెలరీస్ సిబ్బందిని ఆయన సోమవారం పరామర్శించారు. పీఎంజే జ్యువెలరీస్‌కు వెళ్లి ఘటన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చివరికి కాల్పులు జరిపి పడిపోయిన వారు చనిపోయారని పారిపోయారే తప్ప పోలీసులు రావడం వల్లనో లేదా ప్రభుత్వ స్పందన వల్ల కాదని అన్నారు. 32 గంటలు గడిచినా నిందుతులను పట్టుకోలేపోయారని, ఇంత హీనస్థితిలో జిల్లా పోలీసు యంత్రాంగం ఉందని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్‌ను స్మార్ట్‌సిటీతోపాటు సేఫ్ సిటీగా మార్చేందుకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వెయ్యికిపైగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారని, కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. పోలీసులు నేరాలను అరికట్టడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రజలే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని గస్తీ తిరిగే పరిస్థితి ఎదురైందన్నారు. ప్రభుత్వం పోలీసులను సరిగా పనిచేయనివ్వడం లేదని విమర్శించారు. ముగ్గురు మంత్రులున్న జిల్లాలో బాధితులను పరామర్శించడానికి ఎవరికి టైం దొరకడం లేదా అని ప్రశ్నించారు. మొన్ననే బండి సంజయ్ కోట్లు కుమ్మరించి మున్సిపల్ ఎన్నికల్లో గెలిచారని, కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా కరీంనగర్‌లో జరిగిన ప్రభుత్వ వైఫల్యంపై సీఎం రేవంత్‌రెడ్డిని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి టి జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్‌రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, మాజీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణ, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ పాల్గొన్నారు.

## ఫైటర్ జెట్స్.. మేడిన్ ఏపీ

**పుట్టపర్తిలో యుద్ధ విమాన తయారీ ప్లాంట్**

**ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం**





**అమరావతి, మే 4 మీడియా టుడే**
ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో భారీ పెట్టుబడులతో ఏపీ దూసుకుపోతోంది. రాష్ట్రంలో మన దేశ ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ల తయారీకి రంగం సిద్ధమవుతోంది. ఈ యుద్ధవిమానాల తయారీ కేంద్రాన్ని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 600 ఎకరాల్లో ఏర్పాటు చేస్తారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను రక్షణశాఖకు చెందిన రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది.

ఈ ప్రతిపాదనలపై రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ శాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఏరో అండ్ డిఫెన్స్ పాలసీని ఐటీ అండ్ ఎలక్ష?ట్రనిక్స్ శాఖ రూపొందించింది. రాయలసీమలోని శ్రీ సత్యసాయి జిల్లాలో ఏరోస్పేస్ పరికరాల తయారీ రంగానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధం కావడంతో పాటు.. ప్రతిష్ఠాత్మక జెట్ విమానాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామంటూ ముందుకు రావడంతో రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ శాఖ వెంటనే ఆమోదం తెలిపింది. పుట్టపర్తి కేంద్రంలో డీఆర్‌డీవో దాదాపు 140 అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ)లను తయారు చేస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ. లక్ష కోట్ల పెట్టుబడులు వస్తాయని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. ఏడాది క్రితం సీఎం ఢిల్లీ వెళ్లినపుడు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సమావేశమయ్యారు. యుద్ధ విమాన తయారీ కేంద్రం స్థాపనపై అప్పట్లో వారి మధ్య చర్చ జరిగింది.

## గంగోత్రి నుంచి.. గంగాసాగర్ వరకు

**ప్రతిచోటా కమలం వికసిస్తోంది**

**బెంగాల్ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.. బీజేపీ సుపరిపాలన రాజకీయాలు గెలిచాయి**

**తమిళనాడు, కేరళలో గెలిచిన పార్టీలకు అభినందనలు.. ఎన్నికల ఫలితాలపై ప్రధాని నరేంద్రమోదీ**




**న్యూఢిల్లీ, మే 4: మీడియా టుడే**
దేశంలో గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ప్రతిచోటా కమలం వికసిస్తోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. రాజకీయ పార్టీలు ప్రతీకారం కోసం కాకుండా మార్పు కోసం పనిచేయాలని సూచించారు. సోమవారం వెల్లడైన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో పశ్చిమబెంగాల్, అసోం, పుదుచ్చేరిలో బీజేపీ విజయం సాధించిన నేపథ్యంలో ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో కార్యకర్తలనుద్దేశించి మోదీ ప్రసంగించారు. ఈ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. "ఈరోజు భారత ప్రజాస్వామ్యంపై, అభివృద్ధి కోసం పనిచేసే రాజకీయాలపై, ఏక్‌భారత్, శ్రేష్ట్ భారత్ స్ఫూర్తిపై విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిన రోజు. గంగామాత ప్రవహిస్తున్న ప్రతిచోటా బీజేపీ-ఎన్డీఏ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి" అని మోదీ అన్నారు. బెంగాల్‌లో భయం కాకుండా ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. "బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ సుపరిపాలన రాజకీయాలు ఘనవిజయం సాధించాయి. ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. వారిని శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. వారి కలల్ని, ఆకాంక్షలను నెరవేర్చడానికి సాధ్యమైనంత మేర కృషి చేస్తాం" అని మోదీ అన్నారు. ఇకపై ప్రజలు ప్రతీకారం కాకుండా మార్పు గురించి, భవిష్యత్తు గురించి మాట్లాడుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో, రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, అయితే ప్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదనే విషయాన్ని ఐదు రాష్ట్రాల ప్రజలు ప్రపంచానికి చాటిచెప్పారని వ్యాఖ్యానించారు. ఈరోజు గెలిచింది భారత ప్రజాస్వామ్యం మాత్రమే కాదని, భారత రాజ్యాంగం, రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్య విధానం గెలిచాయని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో మహిళలు పాల్గొన్న తీరు అత్యున్నతమైనది, చరిత్రాత్మకమైనదని అన్నారు. ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించారంటూ ఎన్నికల కమిషన్‌ను, సిబ్బందిని ప్రధాని అభినందించారు. ప్రజాస్వామ్యం గౌరవాన్ని నిలబెట్టడంలో వారి పాత్రను చరిత్ర ఎప్పటికీ గుర్తుపెట్టుకుం టుందని ప్రశంసించారు. ఇక 2026 బెంగాల్ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని 'ఎక్స్'లో మోదీ పేర్కొన్నారు. ఇది బీజేపీ కార్యకర్తల విజయమని, వారి కృషి, కష్టం లేకపోతే ఈ విజయం సాధ్యమయ్యేది కాదని అన్నారు. తమ అభివృద్ధి ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళుతూ ఏళ్లుగా వారు పనిచేసిన తీరుకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. తమిళనాడు, కేరళలో విజయం సాధించిన పార్టీలకు మోదీ అభినందనలు తెలిపారు. రెండు రాష్ట్రాల ప్రజల అభివృద్ధి ఆకాంక్షలు నెరవేర్చేందుకు తమ మద్దతు ఉంటుందన్నారు. తమిళనాడులో ఎన్డీయేకు ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం తమ కూటమి ప్రయత్నాలు కొనసాగుతాయన్నారు.

## ఎస్ఎల్‌బీసీ కాలువలో పడి ఇరిగేషన్ ఈఈ మృతి

**క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లగా ప్రమాదం**

**నల్లగొండ జిల్లా చందనపల్లిలో ఘటన**

**నల్లగొండ క్రైం, మే 4 మీడియా టుడే**



క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) ప్రమాదవశాత్తు ఎస్ఎల్‌బీసీ కాలువలో పడి మృతిచెందారు. సోమవారం నల్లగొండ జిల్లా శివారు చందనపల్లిలో ఈ ఘటన జరిగింది. నల్లగొండలోని రవీంద్రనగర్‌కు చెందిన మద్దెపూరి సతీష్ చంద్ర (52) ఎస్ఎల్‌బీసీ ఇరిగేషన్ విభాగంలో ఈఈగా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం చందనపల్లిలో క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు. ఈ క్రమంలో ఎస్ఎల్‌బీసీ కాలువలో ప్రమాదవశాత్తు జారిపడ్డారు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు సతీష్ చంద్ర మృతదేహాన్ని వెలికితీశారు. సతీష్ చంద్ర భార్య ప్రవళిక ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు తెలిపారు. సతీష్ చంద్ర కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## తెలంగాణలోనూ మాదే అధికారం

**బెంగాల్ ఓటరు తీర్పు చరిత్రాత్మకం: రాంచందర్‌రావు**



**హైదరాబాద్, మే 4 మీడియా టుడే**
బెంగాల్ ఓటర్లు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని.. దేశంలో విభజన రాజకీయాలు చేసిన డీఎంకేకు సైతం తమిళ ఓటర్లు బుద్ధి చెప్పారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలోనూ బీజేపీనే అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నందుకు కాంగ్రెస్‌కు, ఇండి కూటమికి మహిళలు గుణపాఠం చెప్పారని అన్నారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు ముస్లిం మహిళలు, యువకులు బీజేపీలో చేరారు.

ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. బెంగాల్‌లో టీఎంసీ పదిహేనేళ్లుగా రాజకీయ హింసను ప్రేరేపించిందని ఆరోపించారు. ఇప్పుడు అక్కడి ప్రజలు ఆ పార్టీకి చెంపపెట్టులాంటి తీర్పునిచ్చారని పేర్కొన్నారు. బీజేపీ ఏ మతానికీ, ఏ వర్గానికీ వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. బెంగాల్ విజయం స్ఫూర్తి తో తెలంగాణలోనూ ప్రధాని మోదీ నేతృత్వంలో అందరం కలిసికట్టుగా బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో బీజేపీకి సానుకూల ప్రభావం చూపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఢిల్లీలోని కిషన్‌రెడ్డి నివాసంలో విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణతో కలిసి ఆయన మాట్లాడుతూ.. గత 15 ఏళ్లలో తృణమూల్ ప్రభుత్వం బెంగాల్‌ను అస్తవ్యస్థం చేసిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం పెరిగిందని, సీఎంగా రేవంత్ పగ్గాలు చేపట్టాక కూడా ఈ పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదని ఆయన విమర్శించారు. ఉత్తరాది, దక్షిణాది అని పదేపదే మాట్లాడుతూ దేశాన్ని విభజించాలని కుట్రలు చేసిన వాళ్లకు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు తగిన గుణపాఠం చెప్పాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

# ఎటువంటి అంతరాయాలు లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే4**

జిల్లాలో ధాన్యం కోతలు ముమ్మరంగాజరుగుతున్నాయని, ప్రస్తుతం పిక్ దశలో లోకొనసాగు తున్నందున ఎటువంటి అంతరాయాలు లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశించారు. సోమవారంఐడిఓసికార్యాలయంలో పౌర సరఫరాలు శాఖ, సంస్థ, వ్యవసాయ, సహకార, డిఆర్డీఓ, పంచాయతీ రాజ్, వైద్య శాఖల అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు, సౌకర్యాలు పట్ల థర్డ్ పార్టీ పరిశీలనకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో తనిఖీనిర్వహించనున్నట్లు తెలిపారు.లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయొద్దని సూచించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో 185 కేంద్రాలు ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటివరకు 130 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాని,మిగిలినవి సత్వరం ప్రారంభించాలని తెలిపారు. అవసరాన్ని బట్టి మరిన్ని కేంద్రాలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఐదు పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 108 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. ఈ సీజన్లో మొత్తం 1 లక్షా 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.గత సంవత్సరం లక్షా 7 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ఈ సంవత్సరం వరి పంట అధికంగా పండినందున మరింత ఎక్కువ ధాన్యం కొనుగోలు అయ్యే అవకాశముందని తెలిపారు. హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, తాగునీటి, నీడ సౌకర్యం కల్పించాలని సూచించారు. అస్వస్థతకు గురైతే తక్షణమే వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలని తెలిపారు. వాతావరణ శాఖ సూచన మేరకు రానున్న 4 రోజులు జిల్లాకు వర్ష సూచన ఉన్నందున ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, గన్ని సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. కోతలు ప్రారంభమైన నేపథ్యంలో పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కొనుగోలు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వారీగా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించామని అన్నారు.వ్యవసాయ శాఖ ఏఈఓలు రైతు వేదికల వద్ద రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సరైన విధానంలో ధాన్యం విక్రయానికి మార్గదర్శకాలు అందించాలని సూచించారు.ప్రస్తుతం పీక్ మూవ్మెంట్కొనసాగుతున్నందున ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. రైతులకు టోకెన్లు జారీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు తప్పనిసరిగా అంగీకార పత్రాలు సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, వ్యవసాయ అధికారిబాబూరావు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత, వైద్య శాఖ అధికారి డా మధుసూదన్, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం రాత్రి సంభవించిన భీభత్సమైన గాలి,అకాల వర్షం

## నష్టపోయిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



**నాగార్జునసాగర్ నియోజకవర్గశీ, నల్గొండ జిల్లా 04/05/26మీడియా టుడే**

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో అనేక కుటుంబాలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రజల బాధను తన బాధగా భావిస్తూ వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు స్వయంగా ప్రభావిత ప్రాంతాలను సందర్శించి,నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని పరామర్శిస్తూ వారికి ధైర్యం చెప్పారు. అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ,ఎక్కడా నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా పర్యవేక్షించారు.బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవడం ద్వారా ఆయన ప్రజల పట్ల ఉన్న బాధ్యతను మరొకసారి నిరూపించారు.కష్టకాలంలో ముందుండే నాయకత్వం,ప్రజల కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే మనసు, సేవే లక్ష్యంగా జీవించే తత్వం, ఇవన్నీ కుందూరు జయవీర్ వ్యక్తిత్వానికి అద్దం పడతాయి.ఆయనకు పదవి ఒక అధికారమే కాదు,ప్రజల జీవితాలను మెరుగుపర్చే బాధ్యత.ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజల అండగా నిలుస్తూ,ఎలాంటి విపత్తులైనా ధైర్యంగా ఎదుర్కొనేలా ప్రజలకు తోడుగా నిలిచే నాయకుడు కుందూరు జయవీర్ అందుకే ఆయనపై ప్రజల విశ్వాసం మరింత బలపడు తోంది. నాయకుడిగా కాదు,కుటుంబ సభ్యుడిగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన మహానుభావుడు అని, అనుముల పోలే మధుసూదన్ అన్నారు.

# మెదక్ పట్టణంలో బిజెపి విజయోత్సవ సంబరాలు




**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 4**

భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్ అసోం రాష్ట్రాలలో ఘన విజయం సాధించిన సందర్భంగా మెదక్ పట్టణంలో పట్టణ అధ్యక్షుడు నాయినీ ప్రసాద్ ఆధ్వర్యంలోసంబరాలు జరుపుకో వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్. కిసాన్ మోర్చా అధ్యక్షుడు సత్యనారాయణ. ఓబిసి మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్. మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ ఎం ఎల్ ఎన్ రెడ్డి. బిజెపి సీనియర్ నాయకులు లోకేష్ ఇప్ప భరత్. స్వామి శివ . గోవిందరాజ్,రాహుల్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ... భారత దేశంలో కాశ్మీర్ తర్వాత అత్యంత కిరాతక పాలన పశ్చిమబెంగాల్లో సాగుతుందని వారి వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడడాన్ని భారతీయ జనతా పార్టీ గమనించి ఈ దేశంలోని ప్రతి పౌరునికి భారత ప్రభుత్వం అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. అలాంటి తరుణంలో భారతీయ జనతా పార్టీ పశ్చిమబెంగాల్లో పోటీ చేయడానికి వెళితే బిజెపి నాయకులను కార్యకర్తలను టిఎంసి నాయకురాలు మమతా బెనర్జీ ఈ రాష్ట్రం మాది మేమే అధికారంలో ఉన్నాం అనే దురాకారంతో ప్రజలకు తను చెప్పిందే వేదం అంటూ ఎంతోమంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న రాక్షసి మమతా బెనర్జీ రాక్షస పాలన ను అడ్డుకుంది బీజేపీ.. భారతీయ జనతా పార్టీ ఎవీజ ప్రభుత్వం గుండారాజ్యంపై పోరాటం చేసి పక్క దేశంలో ఉన్న బంగ్లాదేశ్ లను కట్టడి చేసి నేడు భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించి రెండు వందల సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించినందుకు హర్షిస్తూ సంబరాలు జరుపుకోవడం జరిగింది మరి తెలంగాణలో కూడా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందనీ దిమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో ఈ దేశంలో అనేక సంస్కరణ తీసుకొచ్చి ఈ దేశ సార్వభౌమత్వానికి గాని ఈ దేశ పారిశ్రామిక రంగానికి గాని ఎనలేని సేవలు చేస్తున్న నరేంద్ర మోడీ,అమిత్ షా అనేక మంది కేంద్ర మంత్రులు ముఖ్యమంత్రులు ఈరోజు భారతీయ జనతా పార్టీని విజయ తీరాన నిలబెట్టడం శుభ సూచికంగా భావిస్తున్నామని తెలిపారు.. శ్యామ ప్రసాద్ ముఖర్జీ పశ్చిమబెంగాల్లో జన్మించి ఈ దేశ సంకెళ్ల నుండి విముక్తి కోసం పోరాటం చేసి భారతీయ జనతా పార్టీ అధికారంలో రావాలన్నటువంటి సదుద్దేశంతో వారు స్థాపించిన భారతీయ జనతా పార్టీ వారి సొంత రాష్ట్రము పశ్చిమబెంగాల్లో అఖండ విజయం సాధించడం వారికి ఈ గెలుపు అంకితమని అని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 4**

: ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 55 దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యలను నేరుగా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తి గతంగా పరిశీలించాలని సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేశారు. ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుదారునికి వెంటనే రశీదు అందజేయాలని, తద్వారా వారి సమస్యపై పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తు పరిష్కారానికి సంబంధించి తీసుకున్న చర్యల వివరాలను కూడా పోర్టల్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎటువంటి నిర్లక్ష్యం లేదా ఆలస్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, శ్రీమతి విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి మిల్లులకు తరలించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 4, 2026:**

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి త్వరగా మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి మండలం సారంగపల్లి, బొక్కలగుట్ట ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో ఒక భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టి కేటాయించిన మిల్లులకు త్వరగా తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కు నేల ఆరోగ్యం మీద మట్టి సేకరించడం వాటి పరీక్షల అవగాహన

## రైతు సంక్షేమం నేల ఆరోగ్యం మన బాధ్యత



**భూపాలపల్లి /గణపురం మీడియా టుడే మే 04**

గణపురం మండలంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రైతు వారం ను రైతు వేదికల యందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా మండలంలో ని గణపురం, చెల్పూర్ , ధర్మారావు పేట క్లస్టర్ లో ఉన్న రైతు వేదికల యందు రైతుల చేత నేల ఆరోగ్యం ప్రతిజ్ఞ చేయించడం రైతులకు నేల ఆరోగ్యం మీద మట్టి నమూనా సేకరించడం , వాటి పరీక్షల ఫలితాల ను బట్టి ఎరువుల వాడకం గురించి వివరించడం జరిగింది, అదే విధంగా నానో యూరియా వాడకం వలన కలిగే లాభాలు వివిధ గ్రామాల్లో ఇది వరకు రైతుల దగ్గర సేకరించిన మట్టి నమూనాల ఫలితాలను కూడా రైతులకు అంద చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపురం , చేల్పూర్ , పర్శురంపల్లి గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్ వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు , పంచాయితీ కార్యదర్శులు రైతులు, పాల్గొనడం జరిగింది.

# సమసమాజ లక్ష్యానికి బహుజన రాజ్యాధికారం అవసరం: ఇబ్రామ్ శేఖర్

**- బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి ప్రజల మద్దతు కోరిన రాష్ట్ర అధ్యక్షుడు**

**- సామాజిక న్యాయానికి బహుజన విధానాలే దారి: ఆర్కే మౌర్య**



**ఉప్పల్, మే 4 (మీడియా టుడే ప్రతినిధి**

: సమసమాజ స్థాపన కోసం బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావడం అవసరమని బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ అన్నారు. బుద్ధుడు, జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్, కాన్షీరాం ఆశయాలను అమలు చేయాలంటే పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్కే లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో న్యాయవాది ఆర్కే మౌర్య ఘణపురంతో సమావేశమై రాబోయే ఎన్నికల్లో కలిసి పనిచేయాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.ఆర్కే మౌర్య మాట్లాడుతూ "బహుజన భావజాలాన్ని బలోపేతం చేసి సామాజిక న్యాయం సాధించేందుకు కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. అదేవిధంగా సమాజంలో సమానత్వం, హక్కులు, అవకాశాలు అందరికీ చేరేలా బహుజన రాజ్యాధికార విధానాలు అమలు కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో దయానంద్, పైసా శ్రీకాంత్, రవి, నాగరాజు, అశోక్, లక్ష్మణ్, శ్వేతశ్రీ, సౌమ్య, రజిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో రమేష్ గౌరకు పీహెచ్‌డీ

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 4 :**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి రమేష్ గౌర డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'మెథిమజోల్, లెవోడోపా, మిటాపివాట్ సల్ఫేట్, వారెనిక్లిన్ టార్ట్రేట్ అనే క్రియాశీల ఔషధ పదార్థాల వినూత్న సంశ్లేషణ పద్ధతుల అభివృద్ధి'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్.సురేంద్ర బాబు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ రమేష్ చేసిన డాక్టరల్ పరిశోధన, కీలకమైన ఫార్మాస్యూటికల్ సమ్మేళనాల కోసం సమర్థవంతమైన, సురక్షితమైన, ఆర్థికంగా లాభదాయకమైన సంశ్లేషణ మార్గాలను రూపొందిం చడంపై దృష్టి సారించినట్టు తెలిపారు. డాక్టర్ రమేష్ నాలుగు ముఖ్యమైన క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐల) కోసం నూతన, విస్తరించదగిన ప్రక్రియలను అభివృద్ధి చేసి, తద్వారా దిగుబడి, మలినాల నియంత్రణ, ప్రక్రియ భద్రత, పారిశ్రామిక సాధ్యతను గణనీయంగా మెరుగుపరి చినట్టు వివరించారు. ముఖ్యంగా, ఆయన చేసిన కృషిలో మెథమజోల్ కోసం క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ) ఆధారిత పటిష్టమైన ప్రక్రియ, లెనోడోపా కోసం సరళీకృత రెండు దశల సంశ్లేషణ, మిటాపివాట్ సల్ఫేట్ కోసం ఆప్టిమైజ్ చేసిన బహుళ దశల మార్గం, అధిక స్వచ్ఛత, నియంత్రణ సమ్మతిని నిర్ధారించే వేరెనిక్లిన్ టార్ట్రేట్ కోసం నైట్రోసమైన్ రహిత మార్గం ఉన్నాయని రుజువు చేశాడన్నారు. అధునాతన విశ్లేషణాత్మక లక్షణాల మద్దతుతో ఆయన చేసిన పరిశోధన, ఔషధ తయారీకి ఆచరణాత్మక, పరిశ్రమకు సంబంధించిన పరిష్కారాలను అందిస్తూ, ప్రాసెస్ కెమిస్ట్రీ రంగంలో విలువైన పురోగతికి దోహదపడుతుందని తెలిపారు. డాక్టర్ రమేష్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఓపెన్ జిమ్ దుస్థితిపై మహమ్మద్ రఫీక్ ఆగ్రహం

**- ప్రమాద ముప్పు నేపథ్యంలో వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్**



**ఉప్పల్, మే 4 (ప్రతినిధి):**

రామంతపూర్ చిన్న చెరువులో ఓపెన్ జిమ్ పరికరాలు దెబ్బతిని విరిగిపో వడంతో ప్రజల భద్రతకు ముప్పు ఏర్ప డింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ జిహెచ్ఎంసి అధికారులకు వినతి పత్రం సమర్పించి, తక్షణమే మరమ్మతులు చేయాలని, అవసరమైతే కొత్త పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రఫీక్ మాట్లాడుతూ ప్రజల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు ఇలాంటి స్థితికి చేరడం దురదృష్టకరమని, వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. దీనిపై స్పందించిన అధికారులు సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొగలి లింగం, ఆదినారాయణ గౌడ్, లగుసాని శ్రీనివాస్ గౌడ్, నరసింహ, గట్టయ్య, ఎండీ షకీల్, చోటు బాయ్ సూరి, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి జనగణనే దిక్సూచి

## వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్సీ



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, మే 4 :** భారతదేశ భవిష్యత్తుకు , సంక్షేమ పథకాల రూపకల్పనలో జన గణన కీలకమని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. ఇవాళ సంగారెడ్డి జిల్లా రామచంద్ర పురంలోని ఆయన స్వ గృహంలో జనగణన అధికారులకు పూర్తి వివరాలు అందించి, అధికారికంగా తన పేరును నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈసారి జన గణన డిజిటల్ పద్ధతిలో జరగడం సంతోషకరమని, ఇది పారదర్శకతను పెంచడమే కాకుండా, భవిష్యత్తులో విద్య, ఉపాధి మరియు మౌలిక సదుపాయాల కల్పనకు ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తుందన్నారు. పట్టభద్రుల ప్రతినిధిగా, యువత మరియు విద్యావంతులు ఈ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వివరాలు నమోదు చేసుకోవడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. క్షేత్రస్థాయిలో కష్టపడుతున్న గణన సిబ్బందికి ప్రజలందరూ సహకరించాలన్నారు. తప్పుడు సమాచారం ఇవ్వకుండా, ఖచ్చితమైన వివరాలతో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అంతకుముందు పటాన్ చెరు నియోజకవర్గంలో ఆర్పీలు ఎమ్మెల్సీని కలిసి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పించాలని, వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జీహెచ్ఎంసీ డీసీ ప్రదీప్ కుమార్, డీఈ వెంకట రమణ, తదితరులు ఉన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి దర్శనం చేసుకున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 4 :** సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ ఆలయ అర్చకులు, వేద పండితులు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.స్వామివారి మండపంలో కలెక్టర్ స్వామి-అమ్మవార్ల శేషవస్త్రం, లడ్డు ప్రసాదం, ఆశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ మేళాలలో జిల్లా యువకులు ఎక్కువగా పాల్గొని తగిన ఉద్యోగాలు పొందాలి

### -జిల్లా కలెక్టర్




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 04 :** జాబ్ మేళాలలో జిల్లాలోని యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగాలు సాధించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు . సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జాబ్ మేళా పోస్టర్లను సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 8వ తేదీన ఉదయం 8:00 గంటల నుండి సంగారెడ్డి పట్టణంలోని తార డిగ్రీ కాలేజీలో ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన యువతకు జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ జాబ్ మేళాలో 250 పైగా వివిధ రంగాలలో గల ప్రైవేట్ కంపెనీలు పాల్గొని తమ కంపెనీలకు-సంస్థలకు అవసరమైన వారిని వారి విద్యా అర్హతల ఆధారంగా ఎంపిక చేసుకుంటారని అన్నారు. మినిమం 10 వ తరగతి పాసైన వారి నుండి ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ వీటితో పాటు ఇతర అన్ని రకాల అర్హతలు గల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ అవకాశాన్ని పొందాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ మరియు యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ సిఇఓ రమేష్, డీపీఆర్ఓ రవికుమార్, సిపిఓ దశరథ్, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఆకాశవాణి కేంద్రం అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వినతి పత్రం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 04 :** కరీంనగర్‌లోఆకాశవాణి (AIR) కేంద్రాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని స్థానిక నివాసులు, కళాకారులు, రచయితలు అయిన శరత్ సాహితీ కళా స్రవంతి కరీంనగర్ అధ్యక్ష కార్యదర్శులు సబ్బని లక్ష్మీనారాయణ, సంకేపల్లి నాగేంద్ర శర్మ, శ్రీ అరబిందో సొసైటీ కరీంనగర్ సెంటర్ అధ్యక్షులు కోల అన్నారెడ్డి, ఉప్పుల రామేశం, విశ్రాంత ఉపాధ్యాయులు, కవి మిత్రులు వెల్ముల జైపాల్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వారు కరీంనగర్ ఎంపీ మరియు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.ప్రస్తుతం కరీంనగర్ ఆకాశవాణి కేంద్రంలో ప్రోగ్రామ్ రూపకల్పన, రికార్డింగ్‌కు తగిన సదుపాయాలు లేవని, దీనివల్ల స్థానిక ప్రతిభకు అవకాశాలు తగ్గుతున్నాయని వారు పేర్కొన్నారు. వ్యవసాయాధారిత ప్రాంతమైన కరీంనగర్‌లో రైతులకు రేడియో కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం కేంద్రాల సరసన కరీంనగర్ కేంద్రాన్ని కూడా అభివృద్ధి చేసి, హై పవర్ ట్రాన్స్‌మిషన్ సెంటర్‌గా మార్పు చేయడంతో పాటు ప్రోగ్రామ్ రూపకల్పన మరియు రికార్డింగ్ స్టూడియోలు తగిన సిబ్బందితో ఏర్పాటు చేయాలని కోరారు.ఈ చర్య ప్రాంతీయ సంస్కృతిని ప్రోత్సహించి ప్రజా ప్రసార సేవలను బలోపేతం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ విషయమై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తగిన చర్యలు తీసుకోవడానికి తోడ్పడగలనని సానుకూలంగా స్పందించారు.

## వీవో భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజలు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 04 :** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ముత్తారం, ధర్మారం ,ఆముదా లపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న వీవో భవన నిర్మాణ పనులకు సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో వీవో భవన నిర్మాణాలకు ప్రభుత్వం ఇస్తున్నదన్నారు. మహిళా సంఘ సభ్యులు సమావేశాలు నిర్వహించేందుకు ఈ భవనాలు ఉపయోగపడతాయన్నారు. మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల ద్వారా మహిళలు లబ్ధిపొందాలని, అలాగే ఈ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నిర్దేశించిన గడువుకు ముందుగా వీవో భవనాల నిర్మాణాలు పూర్తి చేసి వాటి అందుబాటులోకి తేవాలన్నారు.ఈ కార్యక్రమాల్లో ముత్తారం గ్రామ సర్పంచ్ మారవేణి రాజయ్య, ధర్మారం గ్రామ సర్పంచ్ చింతిరెడ్డి పద్మ, ఆముదాలపల్లి గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి మొగిలి, మాజీ జడ్పీటీసీ, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి, పార్టీ నాయకులు బండారు తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కనకం రవీందర్, దేవునూరి కిష్టయ్య, అమ్ముల ఓదెలు, దుర్గం తిరుపతి, గొట్టె మధు,అమ్ముల ఓదెలు, కె.జంపయ్య, పడాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.అంబలి కేంద్రం ప్రారంభం శంకరపట్నం మొలంగూర్ లో ఆగ్రామానికి చెందిన మోరె గణేశ్ ఏర్పాటు చేసి అంబలి కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ వేసవి ఎండలు మండుతున్న నేపథ్యంలో ప్రజల, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ముదావహమని పేర్కొంటూ కేంద్రం నిర్వాహకుడు గణేశ్ ను అభినందించారు. అంబలి కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు.

## సినిమా షూటింగ్‌కు పూజా కార్యక్రమం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 04 :** కరీంనగర్ జిల్లాకు చెందిన యువ దర్శకుడు కార్తీక్ రాజు దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న గెట్ టు గెదర్ చిత్రం యూనిట్ సోమవారం పూజా కార్యక్రమం నిర్వహించింది. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఈ ప్రత్యేక పూజాకార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సినిమా హీరోహీరోయిన్లతోపాటు శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి,ప్రిన్సిపాల్ ప్రసాద్ రాజు, తిమ్మాపూర్, మహాత్మా నగర్ గ్రామాల సర్పంచులు గంకిడి లక్ష్మారెడ్డి, పొన్నాల సంపత్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు శ్రీగిరి రంగారావు, చింతల లక్ష్మారెడ్డి, ధ్యావ శ్రీనివాస్ రెడ్డి, నోముల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పందన అనాథాశ్రమం కు ఆర్థిక సహాయం అందజేత



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 04 :** స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమంలో ఎండల తీవ్రత పెరగడంతో, ఆశ్రమం పైకప్పు ఇనుప రేకులతో నిర్మించబడిన కారణంగా తీవ్రమైన వేడి ఏర్పడి వృద్ధులు అస్వస్థతకు గురవుతున్నారని తెలిసిన వెంటనే, అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137-హా జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్ ఆధ్వర్యంలో ఆశ్రమం పైకప్పును గడ్డివాములతో కప్పేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని డీజీ టీమ్ సభ్యులు ఆశ్రమ నిర్వాహకుడు శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్ మాట్లాడుతూ, వృద్ధుల సేవ కోసం ఎల్లప్పుడూ తమ సంస్థ ముందుంటుందని, ఎలాంటి సహాయం అవసరమైనా తమను సంప్రదించాలని కోరారు. అలాగే అనాధ ఆశ్రమ నిర్వాహకుడు శ్రీనివాస్ కు అలయన్స్ క్లబ్ జీవితకాల సభ్యత్వం (LMF -- Life Member Fellow) లో చేరాలని ఆహ్వానించారు. ావీఖీ సభ్యత్వం అనంతరం వృద్ధుల ఆశ్రమ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి సమాజంతో పంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎఱ+2 సాగర్ రెడ్డి, ౧జ అల్లాడి ఆనంద్ కుమార్, ఆశ్రమ నిర్వాహకుడు శ్రీనివాస్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ఎఱ+1 సుద్దపల్లి ప్రసాద్, ఌజూతీశీ పుల్లాల శ్యామ్,ఌజూ పండుగ నాగరాజు, జీఌజూ సుధాకర్, ఌజు సోమవారపు వెంకన్న, నాగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, =జ మాటేటి శ్రీనివాస్, అడ్వకేట్ నాజియా, అడ్వకేట్ అనూష రెడ్డి, మనీర్ క్లబ్ శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్.




**మీడియా టుడే, నాగర్ కర్నూల్ జిల్లా.**
ఈ రోజు నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 10 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 05, తగు న్యాయం సంబంధించిన అర్జీలు 05 స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలియపరిచి పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు.

# రిజల్ట్స్‌తో ఇండి కూటమికి బుద్ధి రావాలి

## ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, మే 4 :** దేశంలో ఐదు రాష్ట్రాల (పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి) ఎన్నికల ఫలితాలు కేవలం రాష్ట్రాల గెలుపు మాత్రమే కాదని, ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన ఆర్థిక సంస్కరణలు, సంక్షేమ పథకాలకు ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు ఎమ్మెల్సీ డా. అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా రామచంద్ర పురంలో బీజేపీ నాయకులతో కలిసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇండియా కూటమికి తగిన బుద్ధి చెప్పారన్నారు. ' ప్రజా వ్యతిరేక విధాలనాలతో మమతా బెనర్జీ 15 ఏళ్లు బెంగాల్‌ను పాలించారు. 33 ఏళ్లు కమ్యూనిస్టులు, 15 ఏళ్లు తృణమూల్ పాలించిన బెంగాల్ కోటలో బీజేపీ ఘన విజయం సాధించింది. అస్సాంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తుంది. ఉత్తరాది, దక్షిణాది ప్రాంతీయ బేధాలు సృష్టించిన ఇండియా కూటమికి తగిన బుద్ధి చెప్పారు. ఈ ఐదు రాష్ట్రాల ఫలితాలను చూస్తే తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని స్పష్టమవుతుంది. ముఖ్యంగా అస్సాంలో మళ్ళీ అధికారాన్ని నిలబెట్టుకోవడం, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో బీజేపీ గణనీయంగా పుంజుకోవడం పార్టీ సిద్ధాంతానికి దక్కిన విజయం. అభివృద్ధిని విస్మరించి, కేవలం విమర్శలకే పరిమితమైన విపక్షాల కూటమికి ప్రజలు ఈ ఫలితాల ద్వారా తగిన సమాధానం ఇచ్చారు. అంతేకాకుండా జాతీయ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమనుకునే పార్టీలను ప్రజలు ఎన్నటికీ ఆదరించబోరని ఈ ఎన్నికలు నిరూపించాయి. ' అని అంజిరెడ్డి అన్నారు.

## ఎండదెబ్బతో యువకుడు మృతి కుటుంబంలో తీవ్ర విషాదం



**మందమర్రి / మీడియా టుడే మే 04, 2026:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శాంతినగర్ గ్యారేజ్ లైన్‌కు చెందిన బండవరం ప్రశాంత్ (30) ఎండదెబ్బ తగలడంతో ఇంట్లోనే మృతి చెందాడు. మృతుడు ప్రశాంత్‌కు భార్యతో పాటు ఇద్దరు చిన్న కుమారులు ఉన్నారు. పిల్లలు చిన్నారులు కావడంతో ఈ ఘటన అందరినీ కలిచివేస్తోంది. కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.ప్రశాంత్ ఆకస్మిక మృతి బంధువులు, స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇటీవల పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా ఈ ఘటన జరిగినట్లు భావిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు..

# దేశం కోసం, ధర్మం కోసం, దేశంలోని అన్ని వర్గాల

# ప్రజల అభివృద్ధి కోసం నమ్మకంగా పనిచేస్తుంది బీజేపీ పార్టీ

**-రాష్ట్రం ప్రధాన కార్యదర్శి ఓబీసీ మోర్చా, డాక్టర్ వెన్న ఈశ్వరప్ప.**

**-వెస్ట్ బెంగాల్ లో మరో చరిత్ర, ప్రభంజనం.**



**మహబూబ్‌నగర్. మే04(మీడియా టుడే):-** వెస్ట్ బెంగాల్, తమిళ్ నాడులో ప్రజలు అవినీతి, దౌర్జన్యాలకు, కుటుంబ పాలనతో ప్రజలు విసిగి పోయి అక్కడి ప్రభుత్వాలను చిత్తు చిత్తుగా ఓడించారు. ఈ ఇద్దరు ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, స్టాలిన్ కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు, డీ లిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించి మన దేశంలోని మహిళలను, సామాన్య ప్రజలను ఎమ్మెల్యేగా, ఎంపీలుగా కాకుండా అగౌరవపరచినారు, వారికి మహిళలు, అన్ని వర్గాల ప్రజలు తగిన బుద్ధి చెప్పారు.మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం ఒక్క రోజు సెలవు తీసుకోకుండా అవినీతిలేని స్వచ్ఛమయిన పాలనను అందిస్తూ మన దేశాన్ని ప్రపంచంలోనే విశ్వగురువుగా నిలిపినారు ఇదంతా గమనించిన ప్రజలు ఈ రోజు మూడు రాష్ట్రాలు అయిన వెస్ట్ బెంగాల్లో, అస్సాంలో,పాండిచేరిలో అత్యధిక మెజర్టీతో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించడం మహా అద్భుతం. ఈ గెలుపు కోసం అక్కడి రాష్ట్రాలలో నిరంతరం కృషి చేసిన బీజేపీ జాతీయ నాయకులకు, రాష్ట్ర నాయకులకు మరియు కార్యకర్తలకు కృతజ్ఞతలు. మన రాష్ట్రంలోని బీజేపీ నాయకులకు కార్యకర్తలకు మరియు అభిమానులకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు. వచ్చే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కూడా ఖచ్చితంగా భారతీ జనతా పార్టీ మన రాష్ట్రంలోనీ ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించడం ఖాయం.

# నారాయణఖేడ్ మున్సిపల్ కో-ఆప్షన్ ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడు

**- నాలుగు స్థానాలు కైవసం**

**నారాయణఖేడ్, మే 4:** నారాయణఖేడ్ మున్సిపాలిటీలో సోమవారం నిర్వహించిన కో-ఆప్షన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం నాలుగు కో-ఆప్షన్ సభ్యుల స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కౌన్సిలర్లు ఏకాభిప్రాయంతో ఈ సభ్యులను ఎన్నుకోవడం విశేషం.ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులు:మైనారిటీ బిసి ఈ వర్గానికి చెందిన మొహమ్మద్ అబ్దుల్ కయుం (ముంతాజ్ సెట్), కురుమ బీసీ బి వర్గానికి నర్సు గోండ, మైనారిటీ బిసి ఈ వర్గానికి అర్షిన్ సుల్తాన్ మహమ్మద్ అబ్దుల్ మోహిజ్, వీరశైవ లింగాయత్ బిసి డి వర్గానికి శెట్టి రేష్మ (శెట్టి శంకర్) ఎన్నికయ్యారు.ఎక్స్ అఫీషియల్ సభ్యుడిగా హాజరైన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. రాబోయే రోజుల్లో నారాయణఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతి, చైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు బాణాపురం రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి, మహేష్ చౌహన్, షారుఖాన్, సజియా తరుణం, ఎం.ఏ. సుబూర్, ఫర్హాన బేగం, మైతాబ్, వివేకానంద, సురేఖ, లక్ష్మణ్, విజయ్ బుజ్జి, నజీబ్, పి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

**ములుగు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి**



**ములుగు ప్రతినిధి మే 04-2026(మీడియా టుడే )** ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్.జి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సి. హెచ్.మహేందర్. జి,డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆర్ డి ఓ వెంకటేష్ ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 55 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 12,పెన్షన్ లకు10,ఇతర శాఖలకు సంబంధించినవి 10,డివిజనల్ స్థాయి లో భూ సమస్యలకు సంబంధించి 23 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలియజేశారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా అదనపు కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు డివిజన్ స్థాయి లో అందిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే సంబంధిత మండల తాసిల్దార్ లకు ఆన్లైన్ లో ఫార్వర్డ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రశీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించినవారు తమ సమస్య స్థితిగతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చు అని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్, ఐపీఎస్ సాధనతో సమాజంలో ప్రత్యేక గౌరవం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**ఉప్పల్, మే 4 (మీడియా టుడే ప్రతినిధి)** ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసుల్లో ఉద్యోగం సాధించడం ద్వారా సమాజంలో ప్రత్యేకమైన గౌరవం, గుర్తింపు లభిస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఉప్పల్ డిపో సమీపంలోని సిగ్నేచర్ ఐఏఎస్ అకాడమీని ఆయన సందర్శించి, సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విద్యార్థుల ప్రిపరేషన్ స్థితిని అడిగి తెలుసుకుని వారి కృషిని అభినందించారు.అకాడమీ సేవలపై అభినందనలువిద్యార్థులకు మెరుగైన శిక్షణ అందిస్తున్న సిగ్నేచర్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ ఆర్.ఎస్. రెడ్డిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఉప్పల్ ప్రాంతంలో ఇలాంటి నాణ్యమైన శిక్షణ కేంద్రాలు ఉండటం యువతకు ఎంతో ప్రయోజనకరమని ఆయన పేర్కొన్నారు.ఉప్పల్ ప్రాంతం నుంచి రాబోయే రోజుల్లో మరింత మంది విద్యార్థులు సివిల్స్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.యువతకు స్థానికంగానే కోచింగ్ అవకాశంఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, సిగ్నేచర్ ఐఏఎస్ అకాడమీ ఈ ప్రాంతంలో ఉండటం వల్ల యువతకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన కోచింగ్ లభిస్తుందని అభిప్రాయపడ్డారు.భవిష్యత్ అధికారులుగా తీర్చిదిద్దుతాంఅకాడమీ డైరెక్టర్ ఆర్.ఎస్. రెడ్డి మాట్లాడుతూ, తమ వద్ద చేరే ప్రతి విద్యార్థిని భవిష్యత్‌లో ఉత్తమ అధికారిగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకుంటామని తెలిపారు. వివిధ వయస్సు గల విద్యార్థులకు అనుగుణంగా ప్రత్యేక కోర్సులు అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# గిరిజన దర్బార్ ప్రతి అర్జీపై తక్షణ చర్యలకు పీఓ రాహుల్ ఆదేశాలు

**భద్రాచలం,మే 04(మీడియా టుడే):** గిరిజన దర్బార్‌లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యూనిట్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐటిడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, ఆర్‌సీఓ గురుకులం అరుణకుమారి, ఏడిఎంహెచ్వో సైదులు పాల్గొన్నారు. పీఓ స్వయంగా గిరిజనుల నుంచి విన్నపాలను స్వీకరించారు.ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజనులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న పీఓ వెంటనే సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. గిరిజనుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.పోడు భూములు, భూ వివాదాలు, స్వయం ఉపాధి రుణాలు, బోర్లు, విద్యుత్ కనెక్షన్లు, మచ్చ సొసైటీలు, పెన్షన్లు, విద్య కోసం ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక అంశాలపై అర్జీలు అందినట్లు తెలిపారు.సమర్పించిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, అర్హులైన వారికి విడతల వారీగా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పీఓ రాహుల్ తెలిపారు.



# పినపాకలో కాంగ్రెస్ బలోపేతం

**- బీఆర్ఎస్‌కు షాక్**



**పినపాక,మే04(మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. లింగగూడెం పంచాయితీ 3వ వార్డు సభ్యులు కుంజ రామస్వామి తో పాటు నాయకులు కల్తీ రామకృష్ణ దొర, కల్తీ ఆదినారాయణ, కుంజ శ్రీను, కుంజ క్రిష్ణయ్య, ఇర్ప వీరస్వామి తదితరులు పార్టీ మారడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొత్తగా చేరిన వారిని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తూ, ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. పినపాకలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలోపేతం అవుతోందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య, జిల్లా కార్యదర్శి ఖదీర్,ఏఎంసి డైరెక్టర్ ఊకే బుచ్చయ్య, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, పదుగోనిగూడెం గ్రామ సర్పంచ్ ఈసం సంజీవరావు,సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెల ప్రజలకు అండగా కంది శ్రవణ్

**ఇళ్లు తొలగిస్తే డబుల్ బెడ్రూం హామీ చెరువు కట్టపై పరామర్శ**



**ఉప్పల్, మే 4 (మీడియా టుడే ప్రతినిధి):** చెరువు కట్టపై గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు అండగా నిలుస్తామని, ఇళ్లు తొలగించినా వారిని రోడ్డున పడనివ్వబోమని కాంగ్రెస్ నాయకుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన హబ్సీగూడ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువు కట్టను సందర్శించి అక్కడ నివసిస్తున్న కుటుంబాలను పరామర్శించారు.చెరువు సుందరీకరణ పేరిట గుడిసెల తొలగింపుచెరువుల సుందరీకరణలో భాగంగా గుడిసెలు తొలగించే పరిస్థితి వచ్చినా, బాధితులకు ప్రత్యామ్నాయంగా డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించేలా పై అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఏళ్లుగా అక్కడే నివసిస్తున్న కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు.ప్రజల సమస్యలపై స్పందనస్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, చెరువు కట్ట పరిస్థితిని పరిశీలించారు. ప్రజలకు అన్యాయం జరిగితే తాము ముందుండి పోరాటం చేస్తామని హెచ్చరించారు. పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ అధ్యక్షుడు గన్నారం విజయ్ కుమార్, ధర్మా నాయక్, కిషన్ నాయక్, లక్ష్మా రెడ్డి, మురళీ ముదిరాజ్, మాలు నాయక్, గుండు రాజన్న, వాసు నాయక్, సుమన్ నాయక్, సాయి కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్:** నగల్ గిద్దా మండల పరిధిలోని మావినెల్లి గ్రామంలో సోమవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన రహిమ గారి నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నూతన గృహంలోకి ప్రవేశించిన రహిమ కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివకుమార్, శ్రీకాంత్ పి ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్,మనోహర్ పాటిల్,బస్వరాజు మాజీ సర్పంచ్,స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి

**- ప్రజల నుండి అర్జీల స్వీకరణ**



**భద్రాచలం,మే 04(మీడియా టుడే):** ప్రభుత్వ ఆదేశముల మేరకు డివిజన్ పరిధిలోని మండలాల ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినదని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాలతో పాటు పలు సమస్యలపై ప్రజలు అర్జీలు పెట్టుకున్నారని అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత డివిజన్ అధికారులకు పంపుతూ, ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాకాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, డీఏవో రాజేంద్రనాథ్,డివిజనల్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మహిళల అక్రమ రవాణా (Human Trafficking)

**భారత రాయబార కార్యాలయం, మస్కట్,ఒమన్ ఢ తెలంగాణ ప్రభుత్వం మరియు**

**పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలి -డాక్టర్ లబ్నా సర్వత్**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 04:** శ్రీ అమిత్ నారంగ్ గారికి,రాయబారి, భారత రాయబార కార్యాలయం, మస్కట్, ఒమన్ గారికి సలాం.ఫిబ్రవరి 2026 నుండి మస్కట్‌లో చిక్కుకుపోయిన రోఖియా బేగంను స్వదేశానికి రప్పించవలసిందిగా కోరుతూ,తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం, హైదరాబాద్ నుండి పంపిన ఫ్యాక్స్/వైర్‌లెస్ సందేశం. ఫ్యాక్స్/వైర్‌లెస్ సందేశం నెం. ++ణ-చీ=×ణ/2/41/2026-1, తేదీ 16.04.2026.తేదీ 03.05.2026 మరియు 04.05.2026 తేదీలలో మేము పంపిన ఇ-విజ్ఞప్తులకు కొనసాగింపుగా,ఒమన్‌కు చెందిన యజమాని మరియు/లేదా భారతీయ ఏజెంట్ ద్వారా శ్రీమతి రోఖియా బేగం 'అక్రమ రవాణా'కు గురవడం మరియు 'ఆమె పత్రాలను నిలిపివేయడం'పై ఆమె సోదరి ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుపై మీ తక్షణ దృష్టిని ఆకర్షించడానికి ఇది మా మూడవ విజ్ఞప్తి.ఇంతకుముందు, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం, హైదరాబాద్ నుండి, రోఖియా బేగంను స్వదేశానికి రప్పించమని కోరుతూ మీకు వివరంగా ఫ్యాక్స్ పంపబడింది.సదరు బాధితురాలు శ్రీమతి రోఖియా బేగంను వెంటనే స్వదేశానికి రప్పించి, సంప్రదించవలసిన వివరాల (కాంటాక్ట్) వివరాలతో సహా, మీ సహకారం కోరుతూ పంపిన ఫ్యాక్స్/వైర్‌లెస్ సందేశం నెం. ++ణ-చీ=×ణ/2/41/2026-1, తేదీ 16.04.2026 యొక్క నకలు కింద ఇవ్వబడింది.వలసదారురాలు శ్రీమతి రోఖియా బేగంను స్వదేశానికి రప్పించేందుకు స్థానిక మరియు పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా మస్కట్, ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని కోరడమైనది. ఖాన్ రోఖియా బేగం మస్కట్, ఒమన్ నుండి భారతదేశానికి తీసుకరావాలి.భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాలు మరియు ఓవర్సీస్ వ్యవహారాల మంత్రిత్వ శాఖను, భారతదేశంలోని మస్కట్, ఒమన్‌లో ఉన్న భారత రాయబార కార్యాలయంతో ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా అభ్యర్థిస్తున్నాము.ఈ విషయంపై మీ తక్షణ దృష్టిని కోరుతున్నాము.ధన్యవాదాలు1- అడ్వకేట్ డాక్టర్ లుబ్నా సర్వత్, సామాజిక కార్యకర్త ఢ పర్యావరణ ఆర్థికవేత్త, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, హైదరాబాద్99630024032- శ్రీ రమణ మూర్తి, జై భారత్ ఎన్జీవో, జాతీయ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్3- సాహెబ్జాది రహీమున్నీసా, జల్పల్లి సామాజిక కార్యకర్త, హైదరాబాద్

# పశ్చిమ బెంగాల్, అస్సాం , పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బిజేపీ ఘన విజయం

## నాయకుల కార్యకర్తల సంబరాలు



**నిజామాబాదు, మే 04 (మీడియా టుడే ప్రతినిధి):** పశ్చిమ బెంగాల్, అస్సాం , పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని, ఈరోజు నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తా వద్ద బిజెపి శ్రేణులు బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి , ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ..మమతా బెనర్జీ గత 10 ఏళ్ల నిరంకుశ పాలనలో ఎందరో బీజేపీ కార్యకర్తలు తమ ప్రాణాలను, ఆస్తులను త్యాగం చేశారని, వారి పోరాట ఫలితమే నేడు బెంగాల్‌లో బీజేపీ సాధించిన ఈ చారిత్రాత్మక విజయమని కొనియాడారు. ఈ విజయాన్ని ప్రాణాలర్పించిన కార్యకర్తలకు మరియు నష్టపోయిన సామాన్య ప్రజలకు అంకితం అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో అస్సాం , పుదుచ్చేరిలలో బీజేపీ మరోసారి జయకేతనం ఎగురవేసింది,డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మారని తెలిపారు. తమిళనాడులో బీజేపీకి ఓటు బ్యాంకు గణనీయంగా పెరిగిందని, అయితే ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీజేపీకి పడకుండా నటుడు విజయ్ కి మళ్లడం జరిగింది. విజయ్ కాంగ్రెస్, డీఎంకేలతో కలవకుండా, మోదీ "డబుల్ ఇంజన్ సర్కార్" తో కలిసి నడవాలని వారు ఆకాంక్షించారు. అలాగే కేరళలో కూడా బీజేపీ ఓటింగ్ శాతం పెరగడం శుభపరిణామమని పేర్కొన్నారు.బెంగాల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణ బిజెపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని వారు తెలిపారు. ప్రస్తుతం 8 స్థానాల్లో ఉన్న తెలంగాణబిజెపి, రాబోయే ఎన్నికల్లో 80కి పైగా సీట్లు సాధించి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో కార్యకర్తలు ఏ విధంగానైతే క్షేత్రస్థాయిలో పోరాడారో, అదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోపిడి స్రవంతి రెడ్డి, పోతన్ కార్ లక్ష్మీనారాయణ, నగ్గొల్ల లక్ష్మి నారాయణ, ప్రమోద్ కుమార్, జ్యోతి, బద్దం కిషన్, బొబ్బిలి వేణు, ఇందూర్ సుధా, ఇప్పాకాయల కిషోర్, పద్మా రెడ్డి, నాయిడి రాజన్న, పవన్ ముందడ, ఆనంద్ రావు, చిరంజీవి, బంటు ప్రవీణ్, ఆనంద్ విజయ్ కృష్ణ. చీకోటి రవి, అన్నం గోపి, మల్క మహేందర్, పుట్ట విరేంధర్, బీలోజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులపై తక్షణ చర్యలు

### - అదనపు కలెక్టర్ వేణుగోపాల్

### - గడువులోపు పరిష్కారం... అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే04(మీడియా టుడే):** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్‌తో కలిసి ప్రజల వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిపత్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వెంటనే పరిష్కరించగల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన వాటిని నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రతి ఫిర్యాదులోని మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు, ఆధార పత్రాలతో వినతులు సమర్పిస్తే పరిష్కారం వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణి ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ కావాలని, ప్రతి ఫిర్యాదుకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా కట్టుబడి పనిచేయాలని అధికారులకు సూచించారు.

**ప్రజావాణిలో వచ్చిన కొన్ని దరఖాస్తులు**



జూలూరుపాడు మండలం సూరారం గ్రామానికి చెందిన భూలక్ష్మి తన రేకుల ఇల్లు శిధిలావస్థలో ఉందని, పలుమార్లు ఇందిరమ్మ గృహం కోసం దరఖాస్తు చేసినప్పటికీ మంజూరు కాలేదని వినతి సమర్పించారు. దీనిపై రెండో విడతలో గృహం మంజూరు అంశాన్ని పరిశీలించాలని గృహ నిర్మాణ శాఖ పీడీకి ఎండార్స్ చేశారు.కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని దుర్గానుబస్తీకి చెందిన నోముల వీరకుమారి తన భర్త గుండెపోటుతో మరణించడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని, జీవనోపాధి కల్పించాలని అభ్యర్థించారు. టేకులపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన భూక్య చంద్రనాయక్ తనకు ఉన్న 18.12 ఎకరాల భూమిలో కొంతభాగాన్ని కుమారులకు బదిలీ చేయడానికి దరఖాస్తు చేసినప్పటికీ కే-ఫామ్ జారీ కాలేదని తెలిపారు. ఇల్లందు మండలం సూదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని సుభాష్‌నగర్‌కు చెందిన వేమూరు వీరస్వామి తన ఇంటిని తన సోదరుడు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పలు వినతులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షం అపార నష్టం

### కంటతడి పెట్టుకున్న అన్నదాతలు

### కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం, మొక్కజొన్న బస్తాలు

### రైతుసంఘంనాయకులడిమాండ్

**నేలకొండపల్లి మే 4 మీడియా టుడే**

ఆదివారం సాయంత్రం నేలకొండపల్లి మండల వ్యాప్తంగా ఉరుములు మెరుపులు గాలి దుమారంతో గంటకు పైగా కురిసిన అకాల వర్షంతో ధాన్యం మొక్కజొన్న రాశులు తడిసి ముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేసి నిలువ ఉన్న బస్తాలు సైతం సకాలంలో సంబంధిత మిల్లులకు తరలించకపోవడంతో తడిసిపోయి రైతన్నకు తీవ్ర నష్టం కలిగించాయి. ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసల కోర్చి పంటలు పండించిన అన్నదాతకు ఏడాది పొడవున అడుగడుగునా ఎదురవుతున్న అవాంతరాలు అన్నదాతను కంటిమీద కొనుక్కు లేకుండా చేస్తున్నాయి. దీంతో రైతన్న తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఒకవైపు ప్రకృతి, మరోవైపు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ప్రతి ఏటా రైతన్న తీవ్రంగా నష్టపోతు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు విత్తనం నాటింది మొదలు పంటలు చేతికందే వరకు నిత్యం నరకం చూస్తున్నారు. ప్రకృతి ప్రకోపాలను అధిగమించి అరకొరగా పండించిన పంట ఉత్పత్తులను అమ్ముకునే సమయంలో కూడా కొనుగోలు కేంద్రాలలో అన్నదాత ఆందోళన పడుతూనే ఉన్నాడు. ప్రభుత్వ నిర్లక్ష్యం అధికారుల అలసత్వం వల్ల సకాలంలో కొనుగోళ్లు జరగక, జరిగిన కాంటాలు వేసిన బస్తాలు సకాలంలో రవాణా జరగక అకాల వర్షాలకు కళ్ళ ముందే తడిసి ముద్దవుతున్న, వర్షపు నీటిలో కొట్టుకుపోతున్న ఏమీ చేయలేని దౌర్భాగ్య స్థితిలో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో కాంటావేసి నిలువ ఉన్న బస్తాలను వెంటనే లారీల ద్వారా ఎగుమతి చేయాలని, కాంట వేయకుండా నిలువ ఉన్న మొక్కజొన్న రాశులను తక్షణమే కాంటాలు వేసి ఎగుమతులు చేసి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని సిపిఐ(ఎం) తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు కె.వి రామిరెడ్డి గుడవర్తి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



మోటాపురం గ్రామంలో కొనుగోలు కేంద్రంలోని అకాల వర్షంతో తడిసిన మొక్కజొన్న, ధాన్యం రాశులను సోమవారం వారు సందర్శించి రైతుల ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో 40 వేల బస్తాలు కాంట వేసి ఉన్నాయని, రాత్రి కురిసిన అకాల వర్షానికి అవసరమైన పట్టాలు అందుబాటులో లేకపోవడంతో సకాలంలో వాటిపై కప్పుకోలేక పంట రాశులతోపాటు కాంటావేసిన బస్తాలు సైతం ముద్దాయ్యాయన్నారు. కాంటాలు వేసి 15 రోజులకు పైగా గడిచిన సకాలంలో మిల్లులకు తరలించకపోవడం సంబంధిత అధికారులు, నిర్వాహకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంటా వేసిన మొక్కజొన్న బస్తాలను రైతులే తమ ట్రాక్టర్లతో ద్వారా మద్దులపల్లి మార్కెట్ కు తరలిస్తే రైతులకు రవాణా ఖర్చులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బెల్లం పుల్లయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఇంటూరు అశోక్, సర్పంచ్ ఏలూరు రామారావు, గుగులోతు వీరు, తాళ్లూరు శ్రీనివాసరావు, చావా ప్రవీణ్, భాగం మురళి, రైతులు జోగుపర్తి వెంకయ్య, గడిపూడు వెంకటేశ్వర్లు, గుడవర్తి శ్రీనివాసరావు, బోయినపల్లి వీరయ్య వై కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బస్వాపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్

### ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం అమ్మండి:మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి



**జగదేవ్ పూర్ , మే 04 (మీడియా టుడే )**

జగదేవ్‌పూర్ మండలం బస్వాపూర్ గ్రామంలో ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఐకెపి సిబ్బందితో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ముఖ్యంగా సన్న వడ్లు పండించిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ?500 బోనస్ వర్తిస్తుందని, ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత లోలాకర్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఈదిరెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, సత్తయ్య, రాజు, బాల్ చందర్, తిరుపతి రెడ్డి, నరసింహారెడ ఐలం,రామ్ చంద్రారెడ్డి మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.సంస్థ.ఎండినామ క్రిష్ణయ్య జన్మదినవేడుకలు




**నేలకొండపల్లి మే4మీడియాటుడే**

నేలకొండపల్లి మండల పరిధిలోని రాజేశ్వరపురం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నామకృష్ణయ్య జన్మదిన వేడుకలు సోమవారం. ఫ్యాక్టరీ ఆవరణలో ఉద్యోగులు కార్మికులుఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. నామ కృష్ణయ్య పుట్టినరోజు వేడుకల సందర్భంగా తలసీమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్నినిర్వహించారు. ప్రతిసంవత్సరంసంస్థఎం .డి.నామక్రిష్ణయ్యజన్మదినోత్సవాన్నిపురస్కరించుకొని తలసీమియా బాధితుల కోసం రక్తదానం చేయడం పలు రకాల సేవలు అందించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని కార్మికులు తెలిపారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఖమ్మంలో అన్న క్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఏ.వి.పీ. వై. కోటయ్య, సీనియర్ జనరల్ మేనేజర్.చౌదరి,కేన్.జీ.ఎంఅప్పారావు ,ఏ.జి.ఎం - హెచ్.ఆర్ నరేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 103 ఫిర్యాదులు

### ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాదు, మే 03 (మీడియా టుడే ప్రతినిధి):**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాగా, సబ్ కలెక్టర్, ఆర్డీఓల నేతృత్వంలో డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత డివిజన్ పరిధిలోని తహసీల్దార్ లు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా వైద్య అధికారి డా. తుకారామ్ రాథోడ్ సమీక్ష

### 100% లక్ష్య సాధనకు వైద్యాధికారులకు సూచనలు..

### వేసవి దృష్ట్యా ORS ప్యాకెట్లు తప్పనిసరి ఏర్పాటు

### గర్భిణీ నమోదు, టీకాలు, స్క్రీనింగ్ 100% పూర్తి చేయాలని ఆదేశం

### మలేరియా, టిబి నియంత్రణకు ముందస్తు చర్యలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే04 (మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారామ్ రాథోడ్ ఆధ్వర్యంలో ఐడీఓసీ జిల్లా కార్యాలయంలో సోమవారం మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్షించి, లక్ష్య సాధనపై పలు కీలక సూచనలు చేశారు.వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఆరోగ్య కేంద్రం, ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయతీలు, అంగన్వాడి కేంద్రాలు, చలివేంద్రాలు మరియు జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఓఅర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వడదెబ్బ కేసులపై నిరంతర నివేదికలు సమర్పించాలని సూచించారు. గర్భిణీ స్త్రీల నమోదు జిల్లాలో 100 శాతం పూర్తి చేయడంతో పాటు, వ్యాధి నిరోధక టీకాలు కూడా పూర్తి స్థాయిలో అందించాలని తెలిపారు.అసంక్రమిత వ్యాధులు అయిన బీపీ, షుగర్, థైరాయిడ్, క్యాన్సర్ గుర్తింపు కోసం గ్రామస్థాయిలో స్క్రీనింగ్‌ను 100 శాతం పూర్తి చేయాలని, నివేదికలను సమయానికి సమర్పించాలని ఆదేశించారు. మలేరియా కేసులు పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. టిబి కేసులను గ్రామాల్లో గుర్తించి, పరీక్షలు నిర్వహించి, సమయానికి చికిత్స అందించాలని తెలిపారు.ఇప్పటివరకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లా 98 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు పేర్కొంటూ, మిగిలిన 2 శాతాన్ని త్వరితగతిన పూర్తి చేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని వైద్యాధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు డా. శ్రీధర్ (భద్రాచలం), డా. సాయి కళ్యాణ్ (కొత్తగూడెం), ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ప్రసాద్, డా. ప్రతాప్, డా. హరీష్, డా. రాకేష్, డా. రాందాస్, డా. దినేష్‌తో పాటు ఇతర వైద్యాధికారులు, ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా జానపద కళాకారుల సంఘం నూతన కమిటీ ప్రకటింపు



**వరంగల్ జిల్లా బ్యూరో మే04, మీడియా టుడే.**
నర్సంపేటలోని వాసవి కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం వరంగల్ జిల్లా సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ హాజరై జానపద కళాకారుల స్థితిగతులు, వారి అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్య సందేశాన్ని అందించారు. అనంతరం వరంగల్ జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా ఏకాంబ హనుమంతరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాధాసి ప్రేమ్ కుమార్, సభ్యులుగా మల్లికంటి వెంకన్న, ధన్నాయి కొమురయ్య, గడ్డం సాంబయ్య, పాపయ్యపేట యాకయ్యలను ఎంపిక చేశారు. అలాగే మహిళా విభాగంలో అధ్యక్షులుగా మాటేటి రజిత, ప్రధాన కార్యదర్శిగా ఉదయగిరి సుకన్య, సభ్యులుగా బానోత్ లలిత, తగేరపు సరిత, దాసరి సాంబలక్ష్మిని నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మేకల నారాయణ, రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రమేష్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిమ్మల రాజు, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు డబ్బాల్ రవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# చిల్కానగర్, బీరప్పగడ్డ డివిజన్లకు నిధుల వరద

**- 1.12 కోట్లతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు**

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన**



**ఉప్పల్, మే 4 (మీడియా టుడే ప్రతినిధి)**
చిల్కానగర్ మరియు బీరప్పగడ్డ డివిజన్లలో 1 కోటి 12 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి 129 కోట్ల రూపాయల నిధులతో పలు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం దశలవారీగా జరుగుతోందని పేర్కొన్నారు.మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం ప్రశంసనీయమని, ఎన్నికల హామీలు దశలవారీగా అమలు అవుతున్నాయని తెలిపారు.వంద పడకల ఆసుపత్రి మంజూరు చేయడం, అలాగే హైకోర్ట్ కాలనీ--హెచ్ఎంటి చెరువు అభివృద్ధికి 30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం ఎమ్మెల్యే ఘనతగా పేర్కొన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానిక బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదెలు మృతి



**నడిగూడెం , మే 4,(మీడియా టుడే):**
విద్యుత్ షాక్ తో గేదెలు మృతి. విద్యుత్ షాక్ తో గేదెలు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో జరిగింది. మండల కేంద్రానికి చెందిన వట్టే సీత పాడి గేదె రోజువారి గా మేత కు వెళ్లడంతో ఆదివారం కురిసిన భారీ వర్షం, గాలికి విద్యుత్ స్తంభాల నేల కొరగడంతో మేతకు వెళ్ళిన గేదెలు విద్యుత్ స్తంభాల వైర్లు తగిలి మృతి చెందాయి. తన కుటుంబ జీవనాధారమైన పాడి గేదె మృతి చెందడంతో బాధితురాలు కన్నీటి పర్యంతమైనది. మృతి చెందిన గేదె సుమారు 80 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం ప్రకటించి ఆదుకోవాలని బాధితురాలు వేడుకున్నారురెండవ గేదె ఎవరిది అన్నది ఇంతవరకు ఎవ్వరూ వివరాలు తెలియపరచలేదు.

# వర్షానికి తడిచిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**అన్నదాతలుఅధైర్య పడవద్దు**

**జిల్లాకాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు**



**నేలకొండపల్లి మే 4 మీడియా టుడే**
రైతులు పండించిన ప్రతిగింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు చెప్పారు.ఈ సంవత్సరం పంట దిగుబడి అధికంగా రావడంతో కొనుగోలు కొంత ఆలస్యమైన మాట వాస్తవమని ఆయన చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు తీసుకొచ్చిన మొక్కజొన్న,ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో నగదు సైతం జమ చేస్తుందని ఆయన చెప్పారు.రైతులుఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిచిన ధాన్యం,మొక్కజొన్నలను కూడా కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వంనిదేనని నాగరాజు పెట్టారు.అన్ని విధాలుగా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు.

# మే' 8' న జాబ్ మేళా

**నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి.**



**ములుగు ప్రతినిధి మే 4( మీడియా టుడే )**
జిల్లాలోని నిరుద్యోగ యువత ఉపాధి అవకా శాలను సద్వినియోగం చేసుకో వాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్.జి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే8న ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే మెగా జాబ్ మేళా పోస్టర్ ను అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి,ఆర్ డి ఓ వెంకటేష్,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా మే 8న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డీఈఈట్,టాస్క్,ఉపాధి కల్పన కార్యాలయ సమన్వయంతో సుమారు 100 ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయని తెలిపారు. ములుగు జిల్లాలోని లోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జాబ్ మేళా సమాచారం ప్రతి ఒక్కరికీ చేరేలా వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియాను ఉపయోగిస్తూ ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసేవారికి సమాచారం చేరేలా చూడాలని, టాస్క్ లో నమోదు చేసుకున్న యువతకు కూడా సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన క్రీడల శాఖ అధికారి బి.రామ్మోహన్,ఉపాధి కల్పన అధికారి కొమురయ్య,పౌర సంబంధాల అధికారి ఎండి రఫీక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 7న కోదాడకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు రాక

**నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణుల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరు**

కోదాడ, మే 04 (మీడియా టుడే)–:
కోదాడలో ఈ 7న గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న బి ఆర్ఎస్ శ్రేణుల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి శాసనసభ పక్ష ఉప నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.. ఈ మేరకు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఓ ప్రకటన విడుదల చేశారు.. ఉదయం నియోజకవర్గంలోని మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించ´నున్నారు.. ఆ తరువాత పలు ఐకెపి సెంటర్లను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోనున్నారు అనంతరం కోదాడ గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న బీ ఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై దిశా నిర్దేశం చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు..
ఈ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గురుకుల కళాశాలలో,వసతి గృహాల్లో కాంట్రాక్ట్ వ్యవస్థలో జి.వో.17 రద్దు చేయ్యాలి

**-అయా సంస్థల్లో ఔత్సాహిక యస్సీ యస్టీ కాంట్రాక్టర్లకు రాకుండా చేస్తున్న**

**కుట్రలను విరమించాకొవాలి అని భీమ్ వారియర్స్ డిమాండ్.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
వైరా: వచ్చే 2026– 27 విద్యా సంవత్సరం ఎస్సీ ఎస్టీ బీసీ, జనరల్ గురుకులాల్లో, వసతి గృహాల్లో యస్సి యస్టీ కాంట్రాక్టర్లను అన్యాయం చేసే కాంట్రాక్ట్ వ్యవస్థలో జీవో నెంబర్ 17 రద్దు చేయాలని భీమ్ వారియర్స్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.ఖమ్మం జిల్లాలో ఎస్సీ ఎస్టీ,బిసి గురుకులల్లో ,వసతి గృహాల్లో విద్యార్థులకు, సిబ్బందికి అందుబాటులో తమ పిల్లలుగా భావించి బిల్లులు సరైనా టైంకి రాకపోయినా, అనేక నష్టాలు వస్తున్న గతంలో కాంట్రాక్టర్లు తమానుకుని సర్వీస్ ఇవ్వడం జరిగినది.పేద వర్గాల విద్యార్థులకు అన్యాయం చేస్తూ సంపన్న వర్గాల కాంట్రాక్టర్లకు న్యాయం చేయ విధంగా ప్రాజెక్టు మోనిటరింగ్ యూనిట్(పి ఎం యు ) అనే పేరుతో జీవోను తీసుకొచ్చి విద్యార్థులపై ఒక కుట్రపూరితంగా బలవంతంగా ఎస్సీ ఎస్టీ కాంట్రాక్టర్లను ఈ వ్యవస్థలకు దూరం చేసే విధంగా కుట్రలు చేస్తున్న పరిస్థితి ఈరోజు రాష్ట్ర స్థాయి టెండర్ల లో జరిగినది.ఈ విధంగా ఖమ్మం జిల్లాలో డిపిసి తో సంబంధం లేకుండా ఒక సిండికేట్ కాంటాక్ట్ వ్యవస్థని సృష్టించే విధంగా కుట్రలు జరుగుతున్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోని జీవో నెంబర్ 17 రద్దుచేసి పాత టెండర్ విధానంలోకి వెళ్ళాలని భీమ్ వారియర్స్ తరఫున డిమాండ్ చేస్తూ ఉన్నాము.లేనిపక్షం నుండి దశలవారీగా వివిధ రకాల జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు తెలియజేస్తూ అన్ని వర్గాలను కలుపుకొని పెద్ద ఎత్తున వ్యక్తం చేయడానికి కార్యాచ´రణ కూడా చేపడతామని ప్రభుత్ ప్రభుత్వాన్ని , కుట్రలు చేసే అధికారులను హెచ్చరిస్తున్నాం...ఈ కార్యక్రమంలో భీమ్ వారియర్స్ అధ్యక్షులు ఉదయ్ వారియర్, ఉపాధ్యక్షులు వెంకటేష్, జిల్లా నాయకులు కొట శ్రీకాంత్ వర్మ,సురేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో భద్రతా అంశాలపై సమన్వయ సమావేశం

**బ్యాంకు మేనేజర్లు , బంగారు దుకాణాలు , ఏటీఎం సెంటర్లు , ఫైనాన్షియర్లతో - సమావేశం**

**పోలీసు కమిషనర్ సాయి చైతన్య**




**నిజామాబాదు, మే 03 (మీడియా టుడే ప్రతినిధి):**
ఆదివారము నాడు కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి బంగారం షాపులో జరిగిన దొంగతనం నేపథ్యంలో నిజామాబాద్‌లో భద్రతా అంశాలపై కీలకంగా దృష్టి సారిస్తూ నిజామాబాదు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్లు , బంగారు దుకాణాల యాజమాన్యంతో , ఏటీఎం సెంటర్లు , ఫైనాన్షియర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.నిజామాబాదు జిల్లాలో 44వ జాతీయ రహదారి మరియు నిజామాబాద్ బార్డర్లో మహారాష్ట్ర సరిహద్దు ఉన్నందున ప్రతి ఒక్కరు అలర్ట్ గా ఉండాలని తెలియజేశారు. నేరస్తులు జిల్లాలోనికి ప్రవేశించి ఇలా వచ్చి అలా వెళ్లే ఆస్కారం ఉన్నందున అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో నగరంలో పెరుగుతున్న ఆర్థిక లావాదేవీలు , బంగారం కొనుగోలు– –అమ్మకాల నేపథ్యంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కమిషనర్ వివరించారు. ముఖ్యంగా బ్యాంకులు మరియు జువెలరీ షాపుల్లో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయడం, అలారం వ్యవస్థలు ఏర్పాటు చేయడం, సెక్యూరిటీ గార్డులను నియమించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రాత్రి వేళల్లో పహారా బలపరచడం , నగదు , బంగారం రవాణా సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బ్యాంకు మేనేజర్లు మరియు దుకాణ యజమానులు కూడా పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేసి భద్రతను మెరుగుపరచడానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం ద్వారా నగరంలో చోరీలు , దోపిడీలు వంటి నేరాలను నివారించడంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.సమన్వయ సమావేశం నిర్వహించి, వారి వారి బ్యాంకు లలో, ఎటిఎం లలో, బంగారు షాప్ లలో భద్రతా ఏర్పాట్లు ఎలా ఉన్నాయో అడిగి తెలుసు కొని , తగు సూచనలు ఇచ్చారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి రాజీ పడకూడదన్నారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ , నిజామాబాద్ టౌన్ సిఐ శ్రీనివాసరాజ్ , వన్ టౌన్ ఎస్హెచ్ఓ రఘుపతి , నిజామాబాదు రూరల్ సిఐ సతీష్ కుమార్ , ఎస్హెచ్వోలు , ఎస్సైలు సిసిఆర్బి సిఐ అంజయ్య , లీడ్ బ్యాంకు మేనేజర్ సునీల్ కుమార్, నిజామాబాద్ గోల్డ్ సిల్వర్ మార్చండి అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మి కాంత్, గోల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి యూసుఫ్ , ఏటీఎం సెంటర్ల అధికారులు ఫైనాన్స్ అధికారులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ నేపథ్యంలో నాచారం పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం



**ఉప్పల్, మే 4 (మీడియా టుడే ప్రతినిధి)**
బక్రీద్ పండుగ సందర్భంగా నాచారం పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. నాచారం మరియు మల్లాపూర్ పీస్ కమిటీలకు చెందిన ప్రముఖ పెద్దలు, సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.సమావేశాన్ని నాచారం సీఐ ధనంజయ్ నిర్వహించి, పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు, ముందస్తు చర్యలపై చర్చించారు.ఈ సమావేశంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మాన్ సింగ్, ఎస్ఐలు మైబెల్లీ, ప్రభాకర్ రెడ్డి, మహిళా ఎస్ఐ విజయ తదితరులు పాల్గొన్నారు.స్థానికంగా పండుగ సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సమన్వయంతో

## మత్స్యకార సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం



**మర్కూక్ ఏప్రిల్ 4 (మీడియా టుడే)**

మర్కూక్ మండలంలోని పాతూరు గ్రామంలో ప్రాథమిక మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో చిన్నబాల భాస్కర్ చేర్మెన్ గా, బోయిని నర్సింలు వైస్ ఛైర్మన్ గా, బురుజు కింది మల్లేశం ప్రధాన కార్యదర్శి గా, పిట్ల రమేష్ గుర్రాల శ్రీను చిన్న బాల నరసింహులు ఉప్పరి కృష్ణ కొక్కొండ కనకయ్య గుర్రాల నరసింహులు డైరెక్టర్లగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతి శ్రీనివాస్ వార్డు సభ్యులు కరుణాకర్ మల్లేశం కనకయ్య గణేష్ మత్స్యకార సంఘం సభ్యులు నర్సింలు బాలయ్య కుమార్ బలరాం స్వామి నర్సింలు సత్తయ్య తదితరులు ఉన్నారు

## ఘనంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పుట్టినరోజు వేడుకలు

**మిర్యాలగూడ, మే 4 (మీడియా టుడే):**



సోమవారం మిర్యాలగూడ హౌసింగ్ బోర్డ్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో ఎన్విఆర్ యూత్ క్లబ్, బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యక ర్తలతో కలిసి కేక్ కట్టింగ్ చేసారు. అనంతరం సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు ఫ్రూట్స్, స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పట్టణ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, కౌన్సిలర్లు, ఇంచార్జులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో రైతులకు భారీ నష్టం

**- మాజీ ఎంపీ నామ**

**-ధాన్యం కొనుగోలు, ఎగుమతుల్లో జాప్యం తగదు - మాజీ ఎంపీ నామ.**

**పంట నష్ట పోయిన రైతులకు తక్షణ నష్ట పరిహారం అందించాలి - మాజీ ఎంపీ నామ**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు, అకాల వర్షంపై బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు జాప్యం వల్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం, మొక్కజొన్న అలాగే ఉండిపోయాయని, కొన్ని చోట్ల పట్టాలు అందుబాటులో లేక ధాన్యం తడిసిపోయిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితి లేదని, నాడు కేసీఆర్ కొనుగోలు కేంద్రాలు అధిక సంఖ్య లో ఏర్పాటు చేయడంతో పాటు, ఖమ్మం జిల్లా బోనకల్‌లో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను స్వయంగా పరిశీలించి నాటి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు. నేడు అనేక చోట్ల పంటను కోసి కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్నపై కప్పిన పట్టాలు గాలికి లేచి పోవడంతో వర్షాలకు తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లిందని నామ పేర్కొన్నారు. అలాగే కాంటాలు వేసి ఉన్న బస్తాలు ఎగుమతి చేయకుండా అలాగే ఉంచడంతో అవి కూడా తడిసిపోయాయని గ్రామానికి చెందిన రైతులు తెలిపారన్నారు. ముఖ్యంగా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో కొందరు చెత్తకు నిప్పు పెట్టగా, అవి పక్కనే ఉన్న పొలాలకు వ్యాపించి కాంటాలు వేసిన వందలాది క్వింటాళ్ల మొక్కజొన్న బస్తాలు, మొక్కజొన్న కంకులు దగ్ధమయ్యాయని తెలియజేశారు. అదే గ్రామం లో మేతకు వెళ్లిన గొర్రెలు మంటల్లో గాలి ఆడక చనిపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు తగిన సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణ పరిహారం ప్రకటించాలని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. రైతులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో రైతులు పంట నష్టపోయినట్లు సమాచారం వస్తోందని పేర్కొన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ధైర్యంగా ఉండాలని నామ సూచించారు.

## బీజేపీ విజయం దేశ సుస్థిరతకు నిదర్శనం

**-- పొడియం బాలరాజు**

**మణుగూరు,మే 04(మీడియా టుడే):**



పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీ సాధించిన విజయం దేశ సమగ్రత, సుస్థిరతకు నిదర్శనమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పినపాక నియోజకవర్గ అభ్యర్థి పొడియం బాలరాజు అన్నారు. మణుగూరులో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ఆయన మాట్లాడారు.ప్రతిపక్షాలు, టీఎంసీ పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినప్పటికీ, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆలోచనలను గుర్తిస్తూ బెంగాల్ ప్రజలు బీజేపీకి విజయాన్ని అందించారని తెలిపారు.రాబోయే 2029 ఎన్నికల్లో తెలంగాణలో కూడా బీజేపీ విజయం సాధించడం ఖాయమని, ప్రధాని నరేంద్ర మోడీ, జాతీయ అధ్యక్షులు నితిన్ నవీన్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు నాయకత్వంలో పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయని చెప్పారు.మణుగూరు బస్టాండ్ నుంచి మార్కెట్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో ముస్కు శ్రీనివాస్ రెడ్డి, పున్నం బిక్షపతి, లింగంపల్లి రమేష్, ఈసాల వెంకటేశ్వర్లు, పట్టా బిక్షపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 4, 2026:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం గంగారం గ్రామపంచాయతీ సర్పంచ్ జాడి రాజ్ కుమార్ గ్రామంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు వినియోగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన బల్మూరి పద్మ తనకు చెన్నూరు మున్సిపాలిటీలోని గేర్ర కాలనీలో ఇల్లు ఉందని, ఈ ఇంటిని ఇతరుల పేరిట నమోదు చేసి అక్రమానికి పాల్పడుతున్నారని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన అంజయ్య తన కుమారుడికి పుట్టుకతో మూగ, చెవుడు ఉన్నాయని, యు డి ఐ డి కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన లక్ష్మణ్ తమ గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని తెలుపుతూ సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం వెల్గనూర్ గ్రామానికి చెందిన గడి కొప్పుల పద్మ తనకు గ్రామ శివారులో గల భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.. చెన్నూరు పట్టణం శ్రీనగర్ కాలనీకి చెందిన అఫ్రోజ్ నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు బెల్లంపల్లి డివిజన్ పరిధిలో బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించాలని, లేని పక్షంలో తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి అర్జీదారులకు రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కుర్చీలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేల పరీక్షలతోనే లాభదాయక సాగు

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- రసాయనాలు వాడి భూమి ఆరోగ్యాన్ని దెబ్బతీయొద్దు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే04(మీడియా టుడే):**



నేల పరీక్షలతోనే లాభదాయకమైన సాగు సాధ్యమవుతుందని, ప్రతి రైతు తన భూమి స్వభావాన్ని తెలుసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా చుంచుపల్లి మండలంలోని ఎస్‌సీబీ నగర్ రైతు వేదికలో సోమవారం నిర్వహించిన "రైతు మహోత్సవం -- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యవసాయ శాస్త్రవేత్తలతో చర్చించి భూమిలోని ఖనిజాల స్థితి, పీహెచ్ విలువలు, నేల స్వభావం వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు .అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, మనిషికి రక్తపరీక్షలు ఎంత అవసరమో, భూమికి కూడా పరీక్షలు చేసి దాని ఆరోగ్యాన్ని కాపాడటం అంతే ముఖ్యమని చెప్పారు. భూమికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకుంటేనే రైతులకు కష్టానికి తగిన ఫలితం దక్కుతుందన్నారు.సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, ముఖ్యంగా అవసరానికి మించి యూరియా మరియు ఇతర రసాయనాల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని, సాగునీటిని ఆదా చేస్తూ భవిష్యత్ తరాలకు సంరక్షించాలని కోరారు.సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా ప్రకృతిని కాపాడుతూ నాణ్యమైన ఆహారాన్ని అందించవచ్చని తెలిపారు. ఏడు రోజుల పాటు జరిగే ఈ అవగాహన కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగానికి మరింత ప్రాధాన్యత పెరుగుతుందని, రైతుల పిల్లలు కూడా ఈ వృత్తిపై ఆసక్తి పెంచుకుని ఆధునిక పద్ధతులతో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. శాస్త్రం తోడైతేనే రైతు భవిష్యత్తు బలంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మేయర్ గణేష్ చౌహాన్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితా కుమారి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బండి కుమార్‌కు దక్కిన అరుదైన గౌరవం

**-నంది అవార్డు ప్రదానం చేసిన -మొగిలిడఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డు దక్కింది. హైదరాబాదులోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో మొగిలిడఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డును అందజేశారు. మాజీ కార్మిక శాఖ మంత్రి, ఎమ్మెల్యే, ప్రముఖ హాస్యనటుడు, డాక్టర్ బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, యిమ్మడి సిల్వర్ గ్రూపు చైర్మన్ యిమ్మడి రమేష్, వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు వంశీ రామరాజు, హైదరాబాదు బుక్ పెయిర్ అధ్యక్షులు డాక్టర్ కవి యాకూబ్, హైదరాబాద్ ఇండియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ కుంభం రమేష్, డిప్యూటీ డైరెక్టర్, అనువాద శాఖ, జి.ఏ.డి సెక్రటేరియట్ హైదరాబాద్ వెలుగు నాగార్జున, ప్రముఖ మిమిక్రీ కళాకారులు, దర్శకులు మల్లెం రమేష్, సంగీత సారధి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పుసులూరి శ్రీలత, నవ్వుల రాజు, ఉత్సవ కమిటీ కన్వీనర్ మొగిలి వెంకటేశ్వర్లు, ప్రముఖ భక్తిగీతాల గాయకులు నాగసాయి చేతుల మీదుగా ఆయనకు ఈ నంది అవార్డును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... తాను రాసిన వార్తలను గుర్తించి ఈ నంది అవార్డు ప్రదానం చేసినందుకు మొగిలిడఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

**గుర్తించిన సంస్థ**

**-మొగిలి ఎంటర్టైన్మెంట్స్**

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాల నుండి వివిధ చానెళ్లు, పత్రికలకు అంకిత భావం నిస్వార్థంతో సేవలందించారు. సమాజ చైతన్యానికి, మానవతస్ఫూర్తికి జన శ్రేయస్సు కోసం సంచలనాత్మక కథనాలతో ఆయన తనవంతుగా కలిగించిన చైతన్యానికి, రగిలించిన స్ఫూర్తితో విశేషకృషి చేశాడన్నారు. సీనియర్ జర్నలిస్టుగా ఇంతకాలం తను చేసిన సేవలకు స్పందించి తమ సంస్థ ఈ సత్కారం చేసిందన్నారు. ఇది ఒక పాత్రికేయుడిగా ఆయనకు దక్కిన అరుదైన గౌరవమన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేతలు కమతం రామకృష్ణ, కోప్పేర ఉపేందర్, రాష్ట్ర ముదిరాజ్ సేవా సంఘం చైర్మన్ కాశబోయిన అనంతరాములు, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నానో ఎరువులు వాడకం పై శిక్షణ కార్యక్రమం

**ములుగు ప్రతినిధి మే 04(మీడియా టుడే )**

ములుగు మండలం ఇంచెర్ల రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో సమగ్ర ఎరువులు యజమాన్యం మరియు నానో ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వాహించడం జరిగింది. ఇంచెర్ల గ్రామ సర్పంచ్ శ్రీ కుమార్ గౌడ్ గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముక్య అతిథులు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శ్రీమతి పద్మావతి గారు,ఆత్మ చైర్మన్ శ్రీ కొండం రవీందర్ రెడ్డి గారు,జిల్లా వ్యవసాయ అధికారి వి.సురేష్ కుమార్ గారు, హాజరయ్యారు. ఆత్మ చైర్మన్ గారు మాట్లాడుతు పంట మర్పిడి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. విశ్వతేజ శాస్త్రవేత్త గారు మాట్లాడుతు అధిక ఎరువుల వాడకం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని చీడ పీడలు ఆశిస్తాయని పచ్చి రొట్ట ఎరువులు వాడలని సూచించారు. వివిధ చీడ పీడల గురించి తెలియచేయడం జరిగింది. .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి =. పరమేశ్వర్ గారు, దేశీ కోఆర్డినేటర్ స్వామి గారు , ఆత్మ డైరెక్టర్లు,సర్పంచ్ లు , వ్యవసాయ విస్తరణ అధికారులు, మండలంలోని రైతులు. తదితరులు పాల్గొన్నారు.



## యుద్ధ ప్రాతిపదికన వాటర్ ట్యాంక్ ఏర్పాటు

### -అల్లే సాయికిరణ్ 48 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



48వ డివిజన్ అంబేద్కర్ నగర్ కాలనీలో పంపుల రిపేర్ పనుల కారణంగా తాగునీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.విషయం తెలుసుకున్న 48వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు అల్లె సాయికిరణ్ గారు వెంటనే స్పందించారు. పై అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన వాటర్ ట్యాంకర్‌ను తెప్పించారు. స్వయంగా కాలనీలో ఉండి ట్యాంకర్ ద్వారా ప్రతి ఇంటికి నీరు అందేలా పర్యవేక్షించారు. పంపుల మరమ్మత్తులు పూర్తయ్యే వరకు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.సకాలంలో స్పందించి సమస్య తీర్చిన సాయికిరణ్ కి కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

## వ్యవసాయ అధికారులు నిత్యం రైతులకు అందుబాటులో ఉండాలి

**భైంసా మే 04 మీడియా టుడే ప్రతినిది**




రైతు బాగుంటేనే మన దేశం బాగుంటుందని ఎల్లవేళలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అండగా ఉంటు ఒదని రైతులకుగ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగారైతు వారో త్సవం కార్యక్రమం సోమవారం భైంసా మండలం దేగాం గ్రామంలో ఉన్న రైతు వేదికలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారులు గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు రైతులు పాల్గొన్నారు.అధికారులు రైతులకు ప్రభుత్వ పథకాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ, అనుబంధ రంగాల అధికారులు రైతులకు చూచనలు సలహాలు ఇస్తూ నిత్యం రైతులకు అందుబాటులో ఉండాలని గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి సూచించారు.

## చిలుకూరు మండల కేంద్రంలోని మీ సేవలో భారీ అగ్ని ప్రమాదం 13 లక్షల ఆస్తి నష్టం

**చిలుకూరు :-ఏప్రిల్ 4(మీడియా టుడే )**



చిలుకూరులో ఆదివారం రోజు రాత్రి వచ్చిన విపరీతమైన గాలి వర్షానికి చంద్ర మీసేవ ఫ్యాన్సీ స్టోర్ లో షార్ట్ సర్క్యూట్ జరిగి విపరీతమైన మంటలు అలుముకొని ఆ మీ సేవ కేంద్రంలోని అందులో ఉన్నటువంటి ఫర్నిచర్ అంతా దగ్ధమైంది ఆ సమయంలో కోదాడ మరియు హుజూర్నగర్ ఫైర్ ఆఫీసర్,సిబ్బంది వెంటనే స్పందించి ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పారు ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు . ఆస్తి నష్టం 13 లక్షల వరకు జరిగిందని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు వేసవికాలంలో వచ్చేటటువంటి చెడు వర్షాలకు భయంకరమైన ఈదురు గాలులకు ప్రజలు కరెంటు విషయంలో ట్రాన్స్ ఫారం వద్దకు గాని లెవెన్ కె.వి లైన్ ల వద్దకు గాని వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత కరెంటు ఏఈ మరియు సిబ్బంది తెలియపరిచారు

## ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హరిత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే04 ( మీడియా టుడే )**

ప్రజావాణిలో వచ్చే ప్రతి ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు, యువరాజ్ మార్మాట్, యం.డెవిడ్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావానిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అన్నారు. గత ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు పెండింగ్ ధరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, ఇళ్ళ గణనలో భాగంగా స్వీయ గణన మే 10 లోగా చేసుకోవాలన్నారు. కార్యాలయంలో పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులు, పొరుగు సేవల ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోవాలన్నారు. అనంతరం ధరఖాస్తులను స్వీకరించారు. చింతల మానేపల్లి మండలం దిందా గ్రామానికి చెందిన డాకి నారాయణ, గ్రామస్తులు నడుస్తున్న రహదారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసు కునుట గురించి ధరఖాస్తు. చింతల మానేపల్లి మండల కేంద్రానికి చెందిన హాజరౌ అమృత, తమ పట్టా భూమిలో ఇతర వ్యక్తులు బలవంతంగా ఇళ్ళ నిర్మాణం చేస్తునందున చర్యలు గురించి ధరఖాస్తు. కాగజ్ నగర్ పట్టణం మారుతి నగర్ కు చెందిన గాడే స్వాతి, తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి ధరఖాస్తు. బెజ్జురు మండలం ఎల్కపల్లి గ్రామానికి చెందిన తైదల రాజేశ్వరి తన పేరు ఇందిరమ్మ మొదటి జాబితాలో వున్నా ఇల్లు మంజూరి కాలేదని దరఖాస్తు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన పుస్తం పూజిత, తన పేరును లిస్టు 3 నుండి లిస్టు 1 కి మార్చుట గురించి ధరఖాస్తు. పెంచికల పేట మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామా శివారులో సర్వే నెం 190,191 ని రెవెన్యు, అటవీ శాఖ అధికారులలో సంయుక్త సర్వే నిర్వహించుట గురించి ధరఖాస్తు. రెబ్బెన మండలం ఎదవెల్లి గ్రామానికి చెందిన ముంజం భాస్కర్ తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజురికి ధరఖాస్తు. చింతల మానేపల్లి మండలం బాలాజీ అనకోడా గ్రామానికి చెందిన కామ్రే శంకర్ తన పట్టా భూమిలో ఇతరుల పేర్లు నమోదైనందున, తొలగించుట గురించి ధరఖాస్తు. ఈ ప్రజావాణిలో అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### రైతులకు నష్టం జరగకుండా ధాన్యం మొక్కజొన్న కొనుగోలు పూర్తి చేయాలి”

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 4 :**

అకాల వర్షాల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, రైతులకు నష్టం జరుగకుండా ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తి చేయాలి.. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కలెక్టర్లు కృషి చేయాలి -- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి”రవాణాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి, టార్పాలియన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలి... రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్”క్రిటికల్ ప్రాంతాల్లో కలెక్టర్ లు పర్యటించాలి. రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలి. అదనపు స్టోరేజి పాయింట్లు ఏర్పాటు చేయాలి... స్టోరేజి సమస్య ఉంటే ఇతర జిల్లాలకు తరలించాలి... రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు”ధాన్యం అధికంగా పండిందని అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి. దిగుమతుల్లో ఆలస్యం జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలి ..ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్”ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రులు.రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై హైదరాబాద్ నుండి మంత్రులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మంత్రులు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖల మంత్రి వాకాటి శ్రీహరి, ఐటీ, పరిశ్రమలు శాఖల మంత్రి శ్రీధర్ బాబు, గృహ నిర్మాణం, రెవెన్యూ మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ, వృద్ధుల సంక్షేమ, మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖల మంత్రి అట్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల ప్రభావంతో ధాన్యం తడిచే పరిస్థితులు ఏర్పడుతున్నందున రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వర్ష సూచనలు ఉన్నప్పుడల్లా వెంటనే రైతులకు సమాచారం చేరవేయాలని అన్నారు. గ్రామ స్థాయి వరకు వ్యవసాయ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి రైతులకు సమాచారం ఇచ్చి జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా టార్పాలిన్లు, గన్నీలు, స్టాకు పాయింట్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షం వచ్చే సూచనలు ఉన్నప్పుడు ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చిట్టచివరి రైతు నుండి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. గత 2 సంవత్సరాల కాలం నుండి ఎలాంటి ఇబ్బందులు రకుండా కోనుగోలు చేశామని, అలాగే ఈ సంవత్సరం కొనుగోలు చేయాలని తెలిపారు. రాబోయే నాలుగు రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున ధాన్యం తడవకుండా అన్ని జిల్లాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం, మొక్కజొన్న సహా ప్రతి రైతు నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతుకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. మే నెల ధాన్యం కొనుగోలుకు అత్యంత కీలకమని, అధికారులందరూ సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లాల కలెక్టర్లు ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత బాధ్యతతో, సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో గత రెండు సీజన్లతో పోలిస్తే అధికంగా ధాన్యం ఉత్పత్తి జరిగిందని, కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, ప్రతి అంశాన్ని నిరంతరం సమీక్షిస్తూ పరిస్థితిని అదుపులో ఉంచాలని అన్నారు .కొనుగోలు కేంద్రాల్లో సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత ఇంచార్జి మంత్రులకు తెలియజేసి తక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా కొనసాగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం రవాణాలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా ముందస్తుగా చేయాలని ఆదేశించారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, టార్పాలిన్ల కొరత లేకుండా చూసుకోవాలని, రైస్ మిల్లర్లతో సమన్వయం పెంచాలని అన్నారు. గోదాములు లేదా మార్కెట్ యార్డ్ షెడ్స్ లో ధాన్యం తడవకుండా భద్రపరచాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వరి మరియు మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తి స్థాయిలో నిర్వహించాలని సూచించారు. కొనుగొలుకు సమగ్ర కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తైన 24 గంటల్లోపే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పౌర సరఫరాలు, సంస్థ, వ్యవసాయ, సహకార డిఆర్డీఓ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి ప్రశ్నించే గొంతుక నుండి బిఆర్ఎస్ గొంతు గా మారారు

- మేడిపల్లి సత్యం -వేసంగి పంట కొనుగోలులో జాప్యం జరుగుతుందని ధర్నా చేయడం శోచనీయం
- ఎలాంటి తరుగు లేకుండా రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్నాం
- బజార్లో పోతుంటే కుక్కలు మొరుగుతాయి... ఎమ్మెల్యే సంజయ్
- ఒక దళిత ఎమ్మెల్యే ఇల్లు కట్టుకుంటే జీవన్ రెడ్డి తీవ్రంగా విమర్శించాడు
- సివిల్ సప్లై కార్పొరేషన్ ఇప్పటికే అప్పుల్లో ఉంది

**జగిత్యాల మీడియా టుడే- మే 4**

జగిత్యాల పట్టణంలోని మోతే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ వేసంగి పంట కొను గోలులో జాప్యం జరుగుతుందని జీవన్ రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాలలో ధర్నా చేయడం శోచనీయం.. మా ప్రభుత్వం ఎల్లవేళలా రైతుల కు అండగా ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎన్నో కష్టాలు పడ్డారు. 40 కిలోల వరి ధాన్యంలో ఏడు కిలోల తరుగు తీసేవారు.. ఏ కోతలు లేకుండా రైతుల నుండి మేము ధాన్యం కొనుగోలు చేస్తున్నా..గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని బిఆర్ఎస్ నాయకులు కొండగట్టు అంజనేయ స్వామి పై ప్రమాణం చేస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.. రెండు సంవత్సరాల కాలంలో మా ప్రభుత్వం ఒక లక్ష 52 656 కోట్ల రూపాయలు వ్యవసాయంపై ఖర్చు చేసింది.. జీవన్ రెడ్డి కేటీఆర్ ను లోఫర్ అన్నారు.. బిఆర్ఎస్ అంటేనే అవినీతి అన్నారు.. అలాంటి జీవన్ రెడ్డి ఇప్పుడు ఎవరి కోసం బిఆర్ఎస్ భజన చేస్తున్నారు. రెండు సంవత్సరాల కాలంలోనే ఇంత నిరాశకు ఎందుకు లోనయ్యారు అర్థం కావడం లేదు.. ప్రశ్నించే గొంతుక నేడు బిఆర్ఎస్ గొంతుకగా మారింది..

**బజార్లో పోతుంటే కుక్కలు మొరుగుతాయి.. ఎమ్మెల్యే సంజయ్**

ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ఇట్లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేసిన నన్ను విమర్శించడం కొంతమందికి పరిపాటిగా మారింది అవన్నీ నేను పట్టించుకోవడం లేదు బజార్లో పోతుంటే కుక్కలు మొరుగుతాయి.. ఈ సంవత్సరం 6 ఎకరాలలో ఎక్కువగా రికార్డు స్థాయిలో వరి పంట పండింది. ఒకేసారి ఐదు లక్షల మెట్రిక్



టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం సాధ్యం కాదు.. రైస్ మిల్లర్లతో ప్రభుత్వం కానీ, అధికారులు కానీ ఎలాంటి లాలూచీ పడలేదు. సివిల్ సప్లై కార్పొరేషన్ ఇప్పటికే అప్పుల్లో ఉంది.. రైస్ మిల్లులన్నీ ధాన్యంతో నిండుకొని ఉన్నాయి ఢిల్లీ అధికారులతో మాట్లాడి ధాన్యాన్ని తరలించే ఏర్పాటు చేస్తున్నాం.. ఈనెల 5వ తేదీన రైస్ మిల్లర్లతో మంత్రి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశాం.. దళిత ఎమ్మెల్యే ఇల్లు కట్టుకుంటే జీవన్ రెడ్డి అనేక విమర్శలు చేశారు.. వరి పంటపై కేవలం రాష్ట్ర ప్రభుత్వానికే కాకుండా కేంద్ర ప్రభుత్వానికి కూడా బాధ్యత ఉంటుంది.. కేంద్రమే మద్దతు ధర ప్రకటిస్తుంది. అందువల్ల మన వద్ద ఎక్కువగా దొడ్డు బియ్యం పండిస్తున్నారు. కానీ అవి ఎవరు మన దగ్గర ఉపయోగించరు అందువల్ల కేంద్రం కొనుగోలు చేసే వరకు వేచి చూడడమే.. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంకు ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ లేఖ రాశారు.. అని అన్నారు..ఈ విలేకరుల సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగినందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి-శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, బండ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి 25 లక్షల నగదు ప్రోత్సాహక పంపిణీ



**మిర్యాలగూడ, మే 4 (మీడియా టుడే)**

విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ, వారి ఉన్నత చదువులకు అండగా నిలుస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పునరుద్ఘాటించారు. ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సన్మానం చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి అత్యధిక మార్కులు సాధించిన 66 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారిని సత్కరించారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొత్తం 25 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపి, ఆయనతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈఓ శరత్ కుమార్, డిఎస్పీ రాజశేఖరరాజు, డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాస్ నేత, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి ప్రోత్సాహకాలు ఎంతో అవసరమని అతిథులు కొనియాడారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సమాజానికి దిశానిర్దేశం చేసిన గొప్ప వ్యక్తుల స్ఫూర్తి నేటి యువతకు అందాలనే ఉద్దేశంతో ఈ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా, బిఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి తాపాన్ని తట్టుకునేలా ఏర్పాటు చేసిన ఉచిత పెరుగన్నంను ముఖ్య అతిథులతో కలిసి పంపిణీ చేశారు. పేద ప్రజల ఆకలి తీర్చడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ?ఈ కార్యక్రమాలతో మిర్యాలగూడ నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. తమ పిల్లల చదువుకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.


## ఎమ్మెల్యే రామారావు పటేల్ హయాంలోనే సాగునీటి రంగం అభివృద్ధి



**భైంసా మే 04 మీడియా టుడే ప్రతినిధి**

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హయాంలో సాగునీటి రంగం అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ సిరం రాజమణి శ్రీనివాస్ అన్నారు. సోమవారం భైంసా మండలం లోని ఇలేగాం గ్రామంలో 25 లక్షల రూపాయల నిధులతో చెరువు మరమ్మత్తులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సిరాల ప్రాజెక్ట్ కు నిధులు మంజూరు చేయించి స్వల్ప కాలం లోనే పునర్నిర్మించి సాగునీటిని అందించారన్నారు. ఇటీవల సిరల చెరువు కట్ట తెగిపోతే ప్రభుత్వం నుంచి నిధులు తతెప్పించి పూనం నిర్మాణం చేశారని అన్నారు. విడతల వారి గా గ్రామ అభివృద్ధి కి నిధులు ఇస్తున్నందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమం లో ఉపసర్పంచ్ శ్రీనివాస్ ఇరిగేషన్ ఏ. ఇ. మనోజ్ కుమార్, నాయకులు శివాజీ పటేల్ , వార్డు సభ్యులు కొండిబా, రాజు, మాజీ ఎం. పి టి. సి. సుభాష్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వార్షికోత్సవాలు



**కోదాడ, మే 04 (మీడియా టుడే)-:**

కోదాడ మండల పరిధిలో చిమిర్యాల క్లస్టర్ పరిధిలో రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రైతు వారోత్సవం కార్యక్రమం నిర్వహించాడు ఇట్టి కార్యక్రమంలో మే 4 నుంచి 19 వరకు రైతులకు భూ సార పరీక్షలపై అవగాహన మరియు కొత్త రకాల పంటలపై ,ఆయిల్ ఫామ్ పంటలు లాభదాయకమని ఏ ఏ ఓ మహేష్ రైతులకు వివరించారు భూసార పరీక్షలు చేయించుకున్న రైతులకు అట్టి వివరాలతో సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగినది . ఈ కార్యక్రమంలో దొరకుంట సర్పంచ్ పాలకి సురేష్ మంగళ్ తండా సర్పంచ్ బాబ్జి నాయక్ ,కూచిపూడి తండ సర్పంచ్ హాజీ నాయక్ , పిఎసిఎస్ సీఈవో జొన్నలగడ్డ కృష్ణ పంచాయతీ కార్యదర్శి సైదులు రైతులు పాల్గొన్నారు.

## కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగల బీభత్సవం

### తాళం వేసిన ఇంట్లో 7 తులాల బంగారం మాయం




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మే 04**

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి శ్రీనివాస కాలనీలో భారీ దొంగతనం జరిగింది. కాలనీకి చెందిన రాజశేఖర్ కుటుంబం 3రోజుల క్రితం ఊరికి వెళ్లగా, అదే అదనుగా భావించిన దొంగలు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. సోమవారం ఉదయం కుటుంబీకులు తిరిగొచ్చేసరికి బీరువాలోని 7 తులాల బంగారం, రూ.60,000 చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితుడు డయల్ 100కు కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్: హరిత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే04 ( మీడియా టుడే )**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆద్వర్యంలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఈ నెల 6 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే జాబ్ మేళా గోడా ప్రతులను అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్, యం. డెవిడ్,తో కలిసి కలెక్టర్ హరిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటి గురుకులంలో నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించే జాబ్ మేళాను జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలన్నారు. ప్రముఖ కంపెనీలలో పని చేయుటకు ఉపాధి కల్పించడానికి జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా క్రీడల యువజన సర్వీసుల శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ సర్కిల్‌లో అక్రమాల జోరు

**"పర్మిషన్" అనేది ఇక్కడ ఆప్షనల్ - అక్రమాలకు అండగా అధికారులు**

**మున్సిపల్ ఆదాయానికి భారీ గండి -జోనల్ కమిషనర్ స్పందించాలంటున్న స్థానికులు**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఘట్కేసర్ సర్కిల్ మే 04**

ఘట్కేసర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే షెడ్లు, గోడౌన్లు, వాణిజ్య భవనాలు నిర్మించబడుతున్నాయి. పట్టణ ప్రణాళిక నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

నివాస ప్రాంతాల్లో వాణిజ్య భవనాల పెరుగుదలప్రత్యేకంగా నివాస ప్రాంతాల్లో వాణిజ్య భవనాలు నిర్మించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యంనంపేట్ శ్రద్ధ హాస్పిటల్ ఎదురుగా షెడ్ నిర్మాణం, రాంపల్లి శ్రీనగర్ కాలనీలో రెసిడెన్షియల్ ఏరియాలో కమర్షియల్ షెడ్ల నిర్మాణం, రికెల్‌ఫోర్డ్ స్కూల్ కమాన్ ఎదురుగా గతంలో కూల్చిన షెడ్ మళ్ళీ తిరిగి నిర్మాణం చేపడుతున్నా అధికారుల చర్యలు మాత్రం శూన్యం.

**ఫిర్యాదులపై స్పందించని అధికారులు :**

స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ డిప్యూటీ కమిషనర్ వాణిరెడ్డి, టీపీఎస్ శ్రీదేవి స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు.

**మామూళ్ల మత్తే కారణమా ? :**

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం వెనుక ఇతర కారణాలున్నాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. "మామూళ్ల మత్తే కారణమా?" అనే ప్రశ్నలు స్థానికుల్లో వినిపిస్తున్నాయి. కొంతమంది నిర్మాణదారులు ప్రభావవంతమైన వ్యక్తుల మద్దతుతో చట్టాలను ఉల్లంఘిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**భవిష్యత్తులో తీవ్ర సమస్యలు :**

పట్టణ అభివృద్ధి నియమాలను అమలు చేయకపోతే భవిష్యత్తులో తీవ్ర సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.

**తక్షణ చర్యల కోసం ప్రజల డిమాండ్ :**

ఘట్కేసర్ సర్కిల్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ - 80 కంపెనీల ద్వారా 3200 పైగా ఉద్యోగ అవకాశాలు**

**-ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు**

**-ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ**

జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మసీ, బ్యాంకింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, తదితర రంగాలకు చెందిన 80 కంపెనీలు పాల్గొని సుమారు 3200 పైగా ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ రోజు ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువత ప్రైవేట్ ఉద్యోగాలను నిర్లక్ష్యం చేయకూడ దని స్పష్టం చేశారు. మన లక్ష్యాలపై దృష్టి ఉంచుకుంటూనే ప్రస్తుతం లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉండకుండా, ప్రారంభంలో వేతనం తక్కువగా ఉన్నప్పటికీ ఉద్యోగాన్ని స్వీకరించి అనుభవాన్ని సంపాదించుకోవాలని తెలిపారు. ప్రైవేట్ రంగంలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ఉండాలని సూచించారు. తనకు తెలిసిన ఒక వ్యక్తి 12 వేల వేతనంతో ఉద్యోగాన్ని ప్రారంభించి 8 సంవత్సరాల్లో లక్షల్లో సంపాదిస్తున్నారని ఉదాహరణగా పేర్కొన్నారు.

**అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ**

మనకు ఇతర లక్ష్యాలు ఉన్నప్పటికీ ఇలాంటి అవకాశాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఉద్యోగం ప్రారంభిస్తే ఆత్మవిశ్వాసం పెరిగి భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని, అలాగే విలువైన అనుభవం కూడా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్, డీట్, జిల్లా అధికారులు, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఈడిఎం దుర్గాప్రసాద్, డిఫెన్స్ అకాడమీ ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

**సీఎం హామీతో జేపీసీకి నూతన ఆశలు**

**నివేదికకు గడువు... అఖిలపక్ష సమావేశంతో తుది నిర్ణయం**

**జేపీసీతో సీఎం భేటీ... సమస్యపై సానుకూల స్పందన**



**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే 04):**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం జవహర్ నగర్ యాంటీ డంపింగ్ యార్డ్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు ముఖ్యమంత్రి నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. డంపింగ్ యార్డును జవహర్ నగర్ నుంచి తరలించాలని విజ్ఞప్తి చేశారు. జేపీసీ ప్రతినిధుల విన్నపాలను శ్రద్ధగా ఆలకించిన ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి ఈ నెల 15వ తేదీ లోపు పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అనంతరం మే 15 తర్వాత అఖిలపక్ష సమావేశం నిర్వహించి డంపింగ్ యార్డ్ సమస్యకు తగిన పరిష్కారం ఖరారు చేయనున్నట్లు తెలిపారు.

**విదేశీ పద్ధతుల అధ్యయనం... అఖిలపక్షంతో ముందడుగు**

ఇక కొత్తగా ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డులపై కూడా అఖిలపక్ష సమావేశంలో అభిప్రాయాలు సేకరించాలని సూచించారు. అవసరమైతే విదేశాల్లో చెత్త నిర్వహణకు అనుసరిస్తున్న శాస్త్రీయ విధానాలను అధ్యయనం చేసేందుకు అఖిలపక్ష ప్రతినిధులు మరియు అధికారులతో కూడిన బృందాన్ని విదేశాలకు పంపేందుకు సిద్ధమని వెల్లడించారు. ఈ సందర్భంగా ఘటకేసర్ రైల్వే వంతెన నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత అధికారులతో మాట్లాడిన సీఎం పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

**ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రాధాన్యం ఇవ్వాలి: వజ్రేష్ యాదవ్**

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌కు ముఖ్యమంత్రి స్పందించి హామీ ఇవ్వడం సంతోషకరమని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యంతో ప్రభుత్వం పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అఖిలపక్ష సమావేశం ద్వారా సమగ్ర చర్చలు జరిపి శాశ్వత పరిష్కారం కనుగొనాలని కోరారు. అలాగే ఘటకేసర్ రైల్వే వంతెన నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తయ్యేలా ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం ప్రాంత ప్రజలకు ఉపశమనంగా ఉంటుందని పేర్కొన్నారు.

**ముఖ్యమంత్రిని కలిసిన ప్రజాప్రతినిధులు... విస్తృత స్థాయి ప్రతినిధుల సమక్షం**

ముఖ్యమంత్రిని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ నాయకత్వంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, యాంటీ డంపింగ్ యార్డ్ జేపీసీ చైర్మన్ డాక్టర్ బి. శంకర్ నారాయణ, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ జడ్పి చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు జే.ఎస్.ఆర్, గిరివర్ధన్ రెడ్డి, చింతల మాణిక్ రెడ్డి, సురేష్ యాదవ్, అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ముప్ప రామారావు, జేపీసీ ప్రతినిధులు పద్మచారి, ఎనుగు సంజీవరెడ్డి, మారం సమ్మిరెడ్డి, గావిని స్వర్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కృతి వ్యవసాయంపై అవగాహన

**నానో ఎరువులు మట్టి నమూనాల భూసార పరీక్షలు - రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ**



**మీడియా టుడే మధిర:**


నానో ఎరువులు మట్టి నమూనాల పరీక్షలు ప్రకృతి వ్యవసాయంపై రైతువేదికలలో అవగాహన సదస్సులు వ్యవసాయ అధికారులు నిర్వహించారు.. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానిక ఎర్రుపాలెం రైతు వేదికలో సోమవారం ఎస్ఓ సాయి శివ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు దిగ్విజయంగా నిర్మించారు. ఇందులో ప్రధానంగా వ్యవసాయ విస్తీర్ణం అధికారులు భూసార పరీక్ష విధానమును ఎరువుల సమతుల్యత మరియు నానో ఎరువుల వాడకం గురించి సవివరంగా వివరించారు. రైతులకు పంటల వారీగా ఎరువులు వినియోగంపై వివరిస్తూ నీటి నిర్వహణ పంటలు మార్పిడి పచ్చి రొట్టె పంటల ప్రాధాన్యత గురించి తెలియజేశారు. అలాగే సమయానుకూలంగా పంటల పరిశీలన చేయడం ద్వారా తెగుళ్లు,పురుగుల బెడదను ప్రారంభ దశలో గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టవచ్చని సూచించారు. ఈ క్రమంలో రైతులకు సాయిల్ హెల్త్ కార్డు పంపిణీ చేశారు. ముఖ్యంగా రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని దీనివల్ల పోషకాల్ లోపాలు గుర్తించి తద్వారా సమగ్ర పోషక యాజమాన్యం పాటించవచ్చునని తెలిపారు. ప్రభుత్వం రెవెన్యూ గ్రామానికి ఒక సాయిల్ వాలంటీర్ను నియమించిందని వీరి ద్వారా గ్రామంలోని రైతులు పొలాల్లో భూసార్ పరీక్షలు నిర్వహించటం, తద్వారా వచ్చిన భూసార పరీక్ష కార్డు ద్వారా గుర్తించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని సూచించారు. రసాయన ఎరువులు వాడకని తగ్గించి సేంద్రియ మరియు జీవన ఎరువులు వైపు రైతులు మొగ్గు చూపాలని సహజసిద్ధమైన వ్యవసాయం ద్వారా పెట్టుబడి తగ్గడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందని చెప్పారు. సరైన పద్ధతులు సరైన మోతాదులు సరైన సమయంలో ఎరువులు యాజమాన్యం పాటిస్తే చాలా వరకు తెగులు మరియు పురుగుల బెడద ఉండదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ,రైతులు పాల్గొన్నారు

## కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు

### పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ దంపతులు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 4:**
జిల్లాలోని రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేష్ కుమార్ గౌడ్ దంపతులు.సోమవారం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న పి.సి.సి అధ్యక్షులు లిమహేష్ కుమార్ గౌడ్ దంపతులకు భూపాలపల్లిశాసనసభ్యులుగండ్ర సత్యనారాయణ రావు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆలయాన్ని దర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనితెలిపారు. లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై, రాష్ట్ర ప్రజలపై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాయినేనీ సంపత్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా బీరన్న విగ్రహ ప్రతిష్టాపన



**బాసర మే 04 మీడియా టుడే ప్రతినిధి బాసర**
మండలంలోని బిద్రెల్లి గ్రామంలో అత్యంత భక్తి శ్రద్ధలతో గొల్ల, కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవాన్ని సోమవారం గ్రామ ప్రజలు కలసి ఘనంగా నిర్వహించారు. గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గత రెండురోజులుగా ప్రత్యేక పూజలను చేపట్టారు. సోమవారం ఉదయం విగ్రహాలను గ్రామంలో ప్రధానవీధుల గుండా ఊరేగించి అనంతరం వేదపండితులు పూజకార్యక్రమాలు చేపట్టి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ తో పాటు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పాల్గొని వీడి విడిగా ప్రత్యేక పూజలు చేసి బీరప్ప దేవుని యొక్క ఆశీస్సులు తీసుకున్నారు.


## రైతులు పండించిన ప్రతి మొక్కజొన్న కొనుగోలు చేస్తా

**అగ్గికి ఆహుతైన మొక్క ధాన్యాన్ని నష్టం అంచనా వేయిస్తాశీ**

**లోడింగ్ కావలసిన లారీలు అందుబాటులో ఉంచుతాం**

**నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తాం**

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి , పువ్వాళ్ళ**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : చింతకాని రైతులు పండించిన ప్రతి మొక్కజొన్న గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రైతులకు హామీ ఇచ్చారు. మండల పరిధిలో ఆదివారం రాత్రి సుడిగాలితో ఏర్పడిన గాలి దుమారాల వల్ల మంటలు చెలరేగి అగ్గికి ఆహుతైన మొక్కజొన్న ధాన్యాన్ని, మంటల్లో కాలిపోయిన 30 గొర్రెలను వారు పరిశీలించి వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు అధికారులచే పంట నష్టాన్ని ఆస్తి నష్టాన్ని చనిపోయిన గొర్రెలకు అంచనా వేయించి పరిహారం అందించి వారిని ఆదుకుంటామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ గొడవలు ఖాళీగా ఉన్న అక్కడ ధాన్యాన్ని నిలవలు చేస్తామని ఆయా ప్రాంతాల్లో ఉన్న గిడ్డంగుల అధికారులకు రాయల నాగేశ్వరరావు ఫోన్ చేసి ఖాళీగా ఉన్న చోటల్లా మొక్కజొన్న ధాన్యాన్ని ఎగుమతి చేసిన లారీలు దిగుమతి చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం పాతర్లపాడు గ్రామంలో మంటల్లో కాలిన మొక్కజొన్న ధాన్యం పంట నష్టం అంచనా వేయడానికి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి ఘటన స్థలానికి పిలిపించారు. కాలి బూడిదైనా మొక్కజొన్న బస్తాలను రైతులు వారిగా అంచనా వేసి రిపోర్ట్ చేయాలని తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ కు ఆదేశించారు. అనంతరం కౌలు రైతులకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులకు సొసైటీ సీఈఓ లకు ఆన్లైన్ లో ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకుని పై అధికారులతో మాట్లాడి కవులు రైతుల సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో మొక్కజొన్న ధాన్యాన్ని పండించిన రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఒక రోజు తేడాతో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి ఎగుమతికి కావలసిన లారీలను కూడా అందుబాటులో ఉంచుతామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని వారు తెలిపారు. వ్యాప్తంగా 30 వేల ఎకరాలలో పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని సుమారు 10 లక్షల క్వింటాలను కొనుగోలు చేసి తీరుతామని ప్రతి గ్రామంలో సుమారు 3 వేల ఎకరాలలో 18 వేల కింటాలు నిల్వలు ఉన్నాయి. వాటన్నిటిని ఎగుమతి చేసేందుకు కావలసిన లారీలను తక్షణమే రైతులకు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. రైతులు తొందరపడి పంట పొలాలలో ఉన్నటువంటి వ్యర్థాలను కాల్చేందుకు నిప్పంటే వద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ కిసాన్ సెల్ మన అధ్యక్షులు కొప్పుల గోవిందరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి, మండల నాయకులు బందెల నాగర్జున, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంచుమర్తి కృష్ణ, బొర్రా ప్రసాద్. నాగులవంచ సొసైటీ మాజీ చైర్మన్ శేషగిరిరావు , ఏ ఈ ఓ కళ్యాణి, రైతులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా యాసంగి వారి ధాన్యము కొనుగోలు చేవట్టాలి

### రాష్ట పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే04 ( మీడియా టుడే )**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు యాసంగి వరి ధాన్యము కొనుగోలు చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట సచివారయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రబాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిలా శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టిఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషన్ ఇలంబర్తి తో కలిసి రాష్ట పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి విడియో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్టంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పలిన్ కవర్లు, అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తున్నందున రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రాంతంలో ఉంచుకోవాలన్నారు. గాలులకు టార్పాలిన్ కవర్లు ఎగిరి పోతున్నాయని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియ జేయలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, షామియానా, ఓ ఆర్ ఎస్, ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైచర్ యంత్రాలు ఆటో మేటిక్ ప్యాడి క్లెనర్ లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలన్నారు. ఎక్కడ కుడా జాప్యం, చేయకుడదన్నారు. హమిలిలు, వాహనాల కొరత రాకుండా సర్దుబాటు చేసుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలకు గ్రామ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పర్య వేక్షించాలన్నారు. మే నెల చివరి కల్లా 80% ధాన్యము కొనుగోళ్ళు పూర్తి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని విడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ యం.డెవిడ్ వివిధ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొనుగోలు కేంద్రంలో మైచర్ యంత్రం, ఆటో మేటిక్ ప్యాడి క్లేనర్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 100 చొప్పున టార్పలిన్ కవరు అందించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హమాలీల కొరత, వాహనాల కొరత లేకుండా స్థానికంగా వున్నా హమాలిలను ,వాహానాలను సర్దు బాటు చేసుకోవాలన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చర్యలు తిసుకుంటామన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఎక్కడ కుడా జాప్యం జరుగకూడదన్నారు. సమన్వయంతో పని చేసి యాసంగి వరి ధాన్యం కొనుగోలు పూర్తీ చేయాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం వహించాకుదన్నారు.ఈ విడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, జిల్లా సహకార శాఖ అధికారి మోహన్, జిల్లా రవాణశాఖ అధికారి రాంచందర్, మార్కెటింగ్ శాఖ అధికారి అశ్పక్ అహ్మద్, పౌర సరఫరాల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు మధుసూదన్ ధన్యజీవి

### -సంతాప సభలో రాంనారాయణ.




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
జర్నలిస్టుగా సుదీర్ఘ కాలం సేవలందించిన సీనియర్ జర్నలిస్టు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ముఖ్య సమాచార అధికారి మారబోయిన మధుసూదన్ ధన్యజీవి అని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ తెలిపారు. అందరికీ తలలో నాలుకలా వ్యవహరిస్తూ మధుసూదన్ వ్యవహరించారన్నారు. ఇటీవల మృతి చెందిన మారబోయిన మధుసూదన్ సంతాప సభ సోమవారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగింది. టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు మధుసూదన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సంతాప సభలో రాంనారాయణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో దశాబ్ద కాలం పాటు మధుసూదన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధిగా విశిష్ట సేవలు అందించారని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వార్తల ద్వారా కృషి చేశారన్నారు. ఖమ్మంజిల్లా జర్నలిస్టు సమాజంతో మమేకమైన మధుసూదన్ ఎందరికో ఆత్మీయుడిగా ఉన్నారన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర నాయకునిగా నల్గొండ జిల్లా కార్యదర్శిగా పనిచేసి యూనియన్ బలోపేతం కోసం కృషి చేశారని రాం నారాయణ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ముఖ్య సమాచార అధికారిగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన సఫలీకృ తులయ్యారన్నారు. జర్నలిస్టులు వృత్తి బాధ్యతలతో పాటు కుటుంబం, ఆరోగ్య విషయాలపై దృష్టిసారించాలని రాంనారాయణ కోరారు. ఈ సభలో ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, -యూనియన్ నాయకులు ఎస్కె మోహినుద్దీన్, వై. మాధవరావు, టిజెఎఫ్ నాయకులు గుద్దేటి రమేష్బాబు ప్రసంగించగా జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి ఎన్. జనార్ధనాచారి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నగల దుకాణాల పరిసరాల్లో అత్యున్నత సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### ఆటోమాటిక్ అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలి - సిపి సునీల్ దత్



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : నగల దుకాణాల పరిసరాల్లో అత్యున్నత నాణ్యత గల సిసిటివి కెమెరాలను,ఆటోమాటిక్ అలారం సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఆదివారం కరీంనగర్లో పిఎంజె జ్యువెలర్స్లో జరిగిన దోపిడీ, కాల్పుల ఘటన నేపథ్యంలో ఖమ్మం నగరంలోని నగల దుకాణాల యజమానులతో, షోరూం దుకాణాల ప్రతినిధులతో సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... నగల దుకాణాల్లో భద్రతతో పాటు సీసీటీవీ నిఘా, అలారం వ్యవస్థలు, యాక్సెస్ కంట్రోల్ వంటి ఆధునిక భద్రతా ఏర్పాట్లు పెంచాలని సూచించారు. అదేవిదంగా మెటల్ డిటెక్టర్ పరికరాలను అమర్చుడం ద్వారా భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. నగల దుకాణాల వద్ద భద్రతను విధిగా సమీక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. అదేవిదంగా పగలు, రాత్రివేళల్లో ఆయుధాల కలిగిన పోలీస్ బృందాలతో ప్రత్యేక గస్తీ నిర్వహిస్తూ.. నిఘాను పెంచాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో సైతం ఇటువంటి దోపిడీ ఘటనలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో పునరావతం కాకుండా అడ్డుకునేందుకు నిరంతరం అప్రమత్తం ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రరెడ్డి, ఎస్బి ఏసీపీ మహేష్, సిఐలు కరుణాకర్, మోహన్ బాబు, బాలకృష్ణ, మురళి, సంజీవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలతోనే మెరుగైన దిగుబడులు

### - చేవెళ్లలో రైతు వారోత్సవాలు



**చేవెళ్ల మే 04(మీడియా టుడే):**
రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేయాలని మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేవెళ్ల మండలంలోని రైతు వేదికలలో రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రైతు వారోత్సవాలలో భాగంగా మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటిస్తే దిగుబడులు పెరుగుతాయని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ మాట్లాడుతూ.. నేల ఆరోగ్య పరిరక్షణకు భూసార పరీక్షలు ఎంతో అవసరమని తెలిపారు. సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. భూసార పరీక్ష ఫలితాల కార్డులు పంపిణీ చేసి, వాటి ఆధారంగా ఎరువుల యాజ మాన్యం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి, పెద్దోళ్ల దయాకర్, తాళ్ళపల్లి నర్సింలు, కృష్ణ నాయక్, సర్పంచులు, గౌడిచర్ల శ్రీనివాస్, అశోక్, ప్రజాప్రతినిధులు, పాల్గొ న్నారు. వివిధ గ్రామాల రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు బాల కోటేశ్వరరావు, రమ్య, ప్రతిభ, వరుణ్ కుమార్ రైతు వారోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### ఖరీఫ్ సీజన్ సిఎంఆర్ బియ్యం

## నిర్ణీత గడువులోగా అందించాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే04 ( మీడియా టుడే )**
2025 ఖరీఫ్ సీజన్ సి ఎం ఆర్ బియ్యంను నిర్ణీత గడువులోగా అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి 2025 ఖరీఫ్ సి ఎం ఆర్ బియ్యం, వరి ధాన్యం దిగుమతి పై రైస్ మిల్లర్ల యాజమాన్యంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన బియ్యాన్ని రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి అందించాలని తెలిపారు. 2025-26 యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేపట్టడం జరిగిందని, అర్హత గల బాయిల్డ్ రైస్ మిల్లర్లు, రా రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హమాలీల కొరత లేకుండా సర్దుబాటు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజిత, అధికారులు, రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ఆసిఫాబాద్(మీడియా టుడే)




కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో బారేగూడ మెయిన్ రోడ్ జ్యోతిరావ్ పూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహాల సమీపంలో శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం గ్రామస్థులతో యూత్ సభ్యులతో కలిసి యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ యూత్ ప్రధానకార్యదర్శి తూమోజు వెంకటేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవిలో వాహనదారులకు బాటసారుల దాహార్తిని తీర్చడమే తమ లక్ష్యమని తెలిపారు.పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు బాటసారుల సౌకర్యార్థం శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.వేసవి తాపాన్ని తట్టుకోవడానికి సామాన్యులు బాటసారులకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. వాహన దారులకు బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు బారెగుడా గ్రామ మెయిన్ రోడ్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహాల సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ప్రతి రోజూ చల్లటి నీరు అందిస్తున్నట్లు యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాలి సంఘం మండల అధ్యక్షుడు నీకోడే సందీప్ యూత్ ముఖ్య సలహాదారులు ఎద్దు ప్రకాశ్ కార్యదర్శి మోర్లే రవి గ్రామ పెద్దలు మోర్లే రామయ్య గ్రామస్తులు శ్రీనివాస్ మధుకర్ యూత్ సభ్యులు మోహన్ సాయి తిరుపతి బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## కల్లాల్లోతడిసిముద్దైనఅన్నదాతఆశలు

**తక్షణమేపంట కొనుగోలుచేసి**

**రైతాంగాన్ని ఆదుకోవాలి బీజేపీ డిమాండ్**



నేలకొండపల్లిమే4 మీడియా టుడే

నేలకొండపల్లి మండలంలో కురిసిన అకాల వర్షాలురైతుల ఆశలపై భారీ దెబ్బ తీశాయి.కల్లా ల్లో ఆరబోసిన మొక్కజొన్న,వరి ధాన్యం కుప్పలు వర్షానికి పూర్తిగా తడిసి పాడవడంతో రైతులుతీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పంటను అమ్మకానికి సిద్ధం చేసిన సమయంలో ఇలావర్షంపడటంతో రైతుల కష్టంవృథాఅయ్యేపరిస్థితి నెలకొంది.ఈనేపథ్యంలోభారతీయజనతాపార్టీ(బీజేపీ)నాయకులుక్షేత్రస్థాయిలోప ర్యటించిపరిస్థితిని పరిశీలించారు. కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్లాకిరణ్, మండల అధ్యక్షుడు పాగర్తిసుధాకర్ ఆధ్వర్యంల ోనాయకు లుపలుగ్రామాల్లోకల్లాలనుసందర్శించిరైతులతోమాట్లాడారుతడిసిన ధాన్యాన్ని చూసి రైతులు కంటతడిపెట్టుకున్నారు.నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. సకాలంలో కొనుగోలు చేసి ఉంటే రైతులు ఇంత నష్టపోయేవారు కాదన్నారు.కాటాలు వేసిన తర్వాత కూడా మొక్కజొన్నను తరలించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.రాత్రింబవళ్లు కల్లాల వద్దే కాపలా కాస్తూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షంతో తడిసిన ధాన్యం నాణ్యత తగ్గిపోతుందనే భయం వారిని వెంటాడుతోందని పేర్కొన్నారు.ఈపరిస్థితుల్లోరైతులుఆర్థికంగాకుదేలవుతున్నారనిఆవేదనవ్యక్తంచేశా రు.అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్నికొనుగోలు చేయాలని, కల్లాలనుండి పంటను యుద్ధ ప్రాతిపదికన తరలించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శులుమల్లబోయిన గోవిందరావు, బాషా రామకృష్ణ, కిసాన్మోర్చామండలఅధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ, సీనియర్ నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏంఎస్ స్పోర్ట్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా మే 04 మీడియా టుడే ప్రతినిది





పట్టణంలోని ఏం ఎస్ స్పోర్ట్ షాప్ ను ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ సోమవారం తన చేతుల మీదుగా ప్రారంభించారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, ఇలాంటి క్రీడా దుకాణాలు స్థానికంగా ఉండటం వల్ల ఆటగాళ్లకు సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం షాప్ యజమానికి అభినందిస్తూ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు.

## కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు

**పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ దంపతులు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 4



జిల్లాలోని రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేష్ కుమార్ గౌడ్ దంపతులు.సోమవారం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న పి.సి.సి అధ్యక్షులు లిమహేష్ కుమార్ గౌడ్ దంపతులకు భూపాలపల్లిశాసనసభ్యులుగండ్ర సత్యనారాయణ రావు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆలయాన్ని దర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనితెలిపారు.లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై, రాష్ట్ర ప్రజలపై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాయినేనీ సంపత్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో PMJ జ్యూవెలరీ షాప్‌లో నగలు దోపిడి ఘటన

**-దావ వసంత సురేష్ - సంఘటన కు బాద్యత వహిస్తూ కేంద్ర రాష్ట హోమ్ శాఖ మంత్రులు రాజీనామా చేయాలి**



జగిత్యాల మీడియా టుడే- మే 4

వ్యాపారస్తులు రాష్టానికి పెద్ద మొత్తంలో టాక్స్ లు కడుతున్న వారికి కనీస రక్షణ లేకుండా పోయింది అని అన్నారు.రాష్టంలో హోమ్ శాఖ రేవంత్ రెడ్డి దగ్గరే పెట్టుకొని కూడా శాంతి భద్రతలు కరువు అయిందని,ఇలాంటి ఘటనల వల్ల రాష్టంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వెత్తలు ఎవరు ముందుకు వస్తారు అని అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ కు చెందిన కేంద్ర హోమ్ సహాయక మంత్రి ఇల్లాక లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు దుండగులను పట్టుకోకపోడం వారి అసమర్ధ తెలుస్తుందని అన్నారు.గత దీ=రా హయాంలో ప్రజలు భయం లేకుండా స్వేచ్ఛగా ఉండేవారు కానీ ఇప్పుడు రౌడీలు, దొంగలు స్వేచ్ఛగా గన్ లతో స్వేచ్ఛగా భయం లేకుండా అంటే మాస్క్ లు కూడా ధరించలేని స్వేచ్ఛను రౌడీలకు కల్పించింది ఈ ప్రభుత్వం, నాడు నయీమ్ వంటి రౌడీ షిట్టర్ లను అంతం చేశారని అన్నారు.ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని శాంతి భద్రతలు మరింత పటిష్టం చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్ పాల్గొన్నారు..

# కాకతీయ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయం

**దీదీ అరాచక పాలనకు చరమగీతం. దేశవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభంజనం**

**-ముగ్గరు మంత్రులున్నా రైతన్నకు కన్నీళ్లే.48 గంటల్లో ధాన్యం కొనాలి**

**-మహిళా బిల్లును అడ్డుకునే కుట్ర. ప్రతిపక్ష నేతవి చిన్నపిల్లల చేష్టలు**

**-సెప్టెంబర్ 10న మోదీ సభకు చీమల దండులా కదిలిరావాలి**

**-మెదక్ ఎంపీ రఘునందన్‌రావు**




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

జిల్లాలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రులు ఘోరంగా విఫలమయ్యారని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలో సోమవారం రెస్ట్ ఇన్ హోటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు ముగ్గురు కీలక మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా రైతుల కన్నీళ్లు తుడిచే నాథుడే లేడన్నారు. మరోవైపు దేశ రాజకీయాల్లో బీజేపీ అప్రతిహత విజయాలతో దూసుకుపోతోందని, దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల్లో విస్తరించిన ఎన్డీఏ హవా.. త్వరలోనే తెలంగాణలోనూ కనిపిస్తుందని స్పష్టం చేశారు. అంగ, వంగ, కళింగ రాజ్యాలతో పాటు కాకతీయుల గడ్డపై కాషాయ జెండా ఎగరడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**జనసంఘ్ ఆవిర్భావం.. 'దేశమే ప్రథమం'**

స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో కాంగ్రెస్, కమ్యూనిస్టుల పాలనను వ్యతిరేకిస్తూ స్వతంత్ర భారతానికి బలమైన రాజకీయ పార్టీ అవసరమన్న ఉద్దేశ్యంతోనే భారతీయ జనసంఘ్ ఆవిర్భవించిందని ఎంపీ రఘునందన్‌రావు గుర్తుచేశారు. 'దేశం కోసం పార్టీ, పార్టీ తర్వాతే వ్యక్తి' అనే నినాదంతో కలకత్తా (పశ్చిమ బెంగాల్) గడ్డపైనే పార్టీ పునాదులు పడ్డాయన్నారు. ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని, ఒకే జెండా ఉండాలన్న ఉన్నతమైన ఆశయంతో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తొలి క్యాబినెట్‌ను సైతం జనసంఘ్ ధైర్యంగా ఎదిరించి నిలబడిందని ఆయన వివరించారు.

**దీదీ అరాచకాలపై సమరం.. దేశవ్యాప్తంగా ఎన్డీఏ హవా**

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ సాగిస్తున్న గూండాగిరీ, అరాచక పాలనకు వ్యతిరేకంగా బీజేపీ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. తొమ్మిది నెలల గర్భిణిని బలితీసుకున్న అరాచక శక్తులను, బంగ్లాదేశ్ అక్రమ వలసదారులను అడ్డుకుంటున్న ఏకైక పార్టీ తమదేనన్నారు. నాడు కేవలం మూడు స్థానాలతో మొదలైన బీజేపీ ప్రస్థానం, నేడు బెంగాల్‌లో అధికారానికి చేరువవుతోందన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి నేడు దేశంలోని 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, అసోం, పుదుచ్చేరిలలో అధికారాన్ని నిలబెట్టుకున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో తమిళనాడులో టీవీకే (విజయ్) పార్టీతో కలిసి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడం, కేరళలో పాగా వేయడం తథ్యమన్నారు.

**విపక్షాల కుట్రలు.. ప్రతిపక్ష నేత తీరు శోచనీయం**

పార్లమెంటులో కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు వ్యవహరిస్తున్న తీరును ఎంపీ తీవ్రంగా తప్పుబట్టారు. మోదీ ప్రభుత్వం చారిత్రాత్మకంగా తీసుకువచ్చిన రాజ్యాంగంలోని 131వ సవరణ (మహిళా రిజర్వేషన్ బిల్లు), డీలిమిటేషన్ బిల్లులను ప్రతిపక్షాలు కావాలనే అడ్డుకునే కుట్ర చేశాయన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ.. కీలకమైన దేశ సమస్యలపై మాట్లాడకుండా తన నాయనమ్మ, కుక్కల భయం గురించి చిన్నపిల్లల చేష్టలతో మాట్లాడటం, మైకుల వద్ద అసభ్యంగా ప్రవర్తించడం ఆయన అపరిపక్వతకు నిదర్శనమని విమర్శించారు.

**ఖమ్మం రైతుల కష్టాలు.. కొనుగోలు కేంద్రాల్లో దందా**

నిన్న మొన్న కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, తాను స్వయంగా పర్యటించి వాస్తవ పరిస్థితులు తెలుసుకున్నానని ఎంపీ రఘునందన్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను అడుగడుగునా దోచుకుంటున్నారని ఆరోపించారు. గన్నీ బ్యాగులు, ట్రిప్ షీట్లు ఇవ్వాలన్నా.. కాంటా వేయడానికి, లారీలు పంపడానికి యథేచ్ఛగా రైతుల నుంచి పైసలు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆరుగాలం శ్రమించిన రైతులు వడ్లు, మొక్కజొన్న రాశుల మీద పడి కన్నీరు పెడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు.

**ముగ్గురు మంత్రులున్నా శూన్యం.. 48 గంటల్లో ధాన్యం కొనాలి!**

రాష్ట్ర క్యాబినెట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు ముఖ్యమైన మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు ఒరిగిందేమీ లేదని ఎంపీ విమర్శించారు. ఒకరు పైసల మంత్రి (ఆర్థిక), ఒకరు వ్యవసాయ మంత్రి, ఇంకొకరు భూముల మంత్రి (రెవెన్యూ) ఉన్నప్పటికీ.. కనీసం వ్యవసాయ శాఖ మంత్రి వచ్చి రైతులను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. ఈ రైతుల ఉసురు తగిలితే ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని హెచ్చరించారు. రాబోయే 48 గంటల్లోగా తడిసిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**కాషాయ ప్రభంజనం.. మే 10న మోదీ సభకు తరలిరావాలి**

దేశ ప్రగతికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో తెలంగాణలో ఎగరబోయేది కాషాయ జెండానే అని రఘునందన్‌రావు స్పష్టం చేశారు. మీడియా సమావేశం జరుగుతున్న హోటల్‌లో కావాలనే ఏసీలు, ఫ్యాన్లు నిలిపివేసి చీకట్లో ఉంచినా.. తమ కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని తేల్చిచెప్పారు. మే 10వ తేదీన సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభ జరగనుందని, ఈ సభకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు చీమల దండులా స్వచ్ఛందంగా కదిలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు,బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నీ ఉదయ ప్రతాప్ ,వాకధాని పుల్లారావు యాదవ్, రుద్ర ప్రదీప్,, నాయుడు రాఘవరావు, నాయకులు చిలుకూరు రమేష్, ఇవి రమేష్, వక్కలంక సుబ్రహ్మణ్యం, పమ్మి అనిత, విజయ రాజు, మందడం సుబ్బారావు, మారుతి బాబురావు, బొబ్బ భాగ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసిటీ బాధితులకు న్యాయం జరిగే వరకు మల్లన్న గొంతు ఆగదు

**రైతుల భూమి గజం పోకుండా అడ్డుకుంటానని హామీ**

**చెప్పిండు అంటే కచ్చితంగా చేస్తాడు!!! అదే తీన్మార్ మల్లన్న స్టైల్**

**మాటలు కాదు..... పని చేసి చూపించే నాయకుడు**

**పీడితవర్గాల ప్రజల కోసం... ఎంత కష్టమైనా వెనక్కి తగ్గని పోరాట యోధుడు**

**ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎక్కడ?**



ఇబ్రహీంపట్నం, మే4(మీడియా టుడే)

యాచారం మండల పరిధిలోని మేడిపల్లి, తాటిపర్తి, కుర్మిద్ద, నానక్ నగర్ తదితర గ్రామాల్లో ఫార్మాసిటీ (ఫ్యూచర్ సిటీ) పేరుతో భారీ స్థాయిలో భూముల స్వాధీనంపై 52 రోజుల నుంచి పోరాటం చేస్తున్న ఫార్మాసిటీ రైతులతో సోమవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భూబాధితులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి మద్దతు తెలిపారు.ఈ సమావేశంలో వందలాది భూబాధిత రైతులు, మహిళలు, యువకులు పాల్గొని తమ బాధలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినిపించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూకబ్జాలు, బలవంతపు స్వాధీనాలు, కనీస మార్కెట్ వాల్యూ కంటే తక్కువ ధరలకు భూములు తీసుకోవడం, అసైన్డ్ భూములను దళితుల నుంచి హరించడం వంటి అనేక అక్రమాలను రైతులు వివరించారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ...ఫార్మాసిటీ పేరుతో రైతుల భూములను లూటీ చేసి రియల్ ఎస్టేట్ మాఫియాకు అప్పగించారు. ఇది అభివృద్ధి కాదు, రైతులపై జరిగిన యుద్ధం. చిన్న రైతులు 1-2 ఎకరాల భూమి కోల్పోయి జీవనోపాధి కోల్పోయారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నీ కాగితాలపైనే మిగిలిపోయాయి అని తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు భూబాధితులకు ఇచ్చిన హామీలు ఎక్కడ?మంత్రి సీతక్క, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇప్పుడు రైతుల సమస్యలపై మీ స్థానం ఏమిటి?ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారా లేదా? అని మల్లన్న ప్రశ్నించారు.న్యాయం కోసం పోరాటం,భూబాధితులకు భరోసాతో పాటు ఈ సమస్యను శాసనసభలో ప్రస్తావిస్తానని,హైకోర్టులో కేసులను వేగవంతం చేస్తానని సరైన పరిహారం లేదా భూముల పునరుద్ధరణ కోసం పోరాడుతానని తెలిపారు.

**భూబాధితుల ప్రధాన డిమాండ్లు**

**బలవంతంగా స్వాధీనం చేసుకున్న భూములను వెంటనే తిరిగి ఇవ్వాలి.**

**సరైన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలి**

**అసైన్డ్ భూములను అసలు యజమానులకు తిరిగి ఇవ్వాలి**

**ఫ్యూచర్ సిటీ పేరుతో భూస్వాధీనాలను నిలిపివేయాలి**

**స్థానిక యువతకు ఉద్యోగాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కల్పించాలి.**

సమావేశం చివర్లో భూబాధితులు ఏకమై తీన్మార్ మల్లన్న నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. త్వరలో ధర్నాలు, పాదయాత్రలు, మహాసభలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ప్రకటించారు.రైతుల భూములపై కన్నేసిన మాఫియా, రాజకీయ నాయకులు గుర్తుంచుకోండి ఇది రైతుల యుద్ధం. ఈ పోరాటం విజయం వరకు ఆగదు అని మల్లన్న హెచ్చరించారు.ఈ అంశాన్ని అన్ని మీడియా సంస్థలు ప్రాధాన్యతగా తీసుకుని ప్రజలకు చేరవేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీవిద్య , కావుల సరస్వతి, సామ నిరంజన్, నేనావత్ శ్రీకాంత్,నారాయణ,అనసూయ,భూబాధిత రైతులు, మహిళలు, యువకులు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాలిపల్లి పాఠశాల 10.వ తరగతి విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఉప సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే ,




గాలిపల్లి జడ్ పి హెచ్ ఎస్ (గ్రామా ) పాఠశాల లో 10 వ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు "ఉప సర్పంచ్ రావుల శ్రీకాంత్ గౌడ్ " విద్యార్థుల ను సన్మానించి మొదటి బహుమతి గా గౌడ శిరీష కు 3000 రూపాయలు ద్వితీయ బహుమతిగా అనంతోజు నందిని కి 2500 రూపాయలు తృతీయ బహుమతి 2000 రూపాయలు గా ఇచ్చి అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి పాలక వర్గం సభ్యులు , ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు , ఈతరం యువజన సంఘం స్పోర్ట్స్ ఇంచార్జీ కేశవేని శ్రీనివాస్ , పాల్గొని విద్యార్థుల విజయాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# పశ్చిమ బెంగాల్ లో బీజేపీ విజయం చారిత్రాత్మకం

## పాగర్తి సుధాకర్



**నేలకొండపల్లి మే4మీడియటు డే**
సోమవారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయాలు సాధించిన సందర్భంగా నేలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో బిజెపిమండలనాయకులుకార్యకర్తలతో స్విట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ పచ్చిమ బెంగాల్ లో బీజేపీ విజయం చారిత్రాత్మకమని అన్నారు, అక్కడి ప్రజలు మార్పు కోరుకున్నారని, బెంగాల్ రాష్ట్ర బీజేపీకార్యకర్తలసుధీర్గ పోరాటమేఈఫలితమని, మమతహయాంలో అక్కడి తృణములు గుండాల నుంచి అక్కడి ప్రజలకు విముక్తికలిగినరోజుఅనిఅన్నారు, దేశం కోసం,సనాతన ధర్మం కోసం మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీపాలనపట్లఅక్కడి ప్రజలు బీజేపీ కి భారీ మెజారిటీ తో పట్టం కట్టారని,అక్కడి ప్రజలు స్వేచ్చను కోరుకున్నారనిఅన్నారు, దేశంలో నరేంద్ర మోదీ,అమితాషా. బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్. నాయకత్వన బీజేపీ రాజకీయాల్లో ఎదురులేని శక్తిగా, రానున్న రోజుల్లో ముందుకు నడుస్తుందని అన్నారు,అస్సాం, పుదుచ్చేరీ రాష్ట్రలో మళ్ళీ అధికారంలోకి రావడం మన ప్రధాని పాలనకు నిదర్శనం అన్నారు, తెలంగాణా లో కూడా రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మన్నే కృష్ణరావు, సీనియర్ నాయకులు కోటి హనుమంతరావు, భువనాసి దుర్గారావు,సూరేపల్లిజ్ఞానరత్నం,మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల నాయకులుపుట సత్యనారాయణ, గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినూద్దీన్, కొండాహర్షవర్ధన్, పిట్టలసూరిబాబు, కందరబోయిన గోపి,ఎలిగేటినర్సిం హారావు,ఎలిగేటి వెంకటేష్, తంగేళ్ల సతీష్,అల్లు కృష్ణరావుజోగుపర్తినారాయణరావు, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఎంపిడిఓ తాసిల్దార్ ఉపాధి హామీ అధికారులు

## సిపిఐ ఎంఎల్ పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

**భూపాలపల్లి / టేకుమట్ల మీడియా టుడే మే 04**
టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి తాసిల్దార్ ఎంపీడీవో ఉపాధి హామీ పథకం అధికారులు సమయపాలన పాటించడం లేదని వారు అన్నారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామచంద్ర మాదిగ పార్టీ మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ ఆధ్వర్యంలో కార్యాలయాలను సందర్శించడం జరిగింది ఉదయం 9 గంటలకే కార్యాలయం తీయాలి కానీ 10:30 అయిన ఆఫీసులు తీసిన దాకాలు కానరావడం లేదు . మండల ఉన్నంత అధికారులు సమయపాలన పాటించకుండా మండలానికి మేమే బాసులం మమ్ములు అడిగేది ఎవరు మా ఇష్టం వచ్చినప్పుడు వస్తామని రీతిలో వ్యవహరిస్తా ఉన్నారు ఎవరు కూడా సమయానికి ఆఫీసు రాకుండా నిర్లక్ష్యం చేస్తా ఉన్నారు వీరిని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి వారిపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం మండలంలో ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి ఎమ్మార్వో ఆఫీస్ ఎంపీడీవో ఆఫీసు ఈజీఎస్ ఉపాధి



హామీ ఆఫీసు లో ఉన్నటువంటి అధికారులు సమయానికి వచ్చి సమస్యలను పరిష్కరించాలి కానీ ఏ ఒక్క మండల ఉన్నత అధికారి సమయానికి రావడం లేదు కనీసం వారిని అడిగే వారు లేరు ఇలా నిర్లక్ష్యం చేసిన అధికారులను చోద్యం చూస్తున్నట్లు చూడకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కి కోరుతున్నాం లేకపోతే ఆందోళనకు సిద్ధమవుతామని తెలియజేస్తున్నాను

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 4**
ఎక్కువ ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు .భూసార పరీక్షల విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవ కార్యక్రమాలు మెదక్ జిల్లాలో పలు రైతు వేదికలలోఘనంగా జరుగుతున్నాయి.సోమవారం మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ కౌడిపల్లి రైతు వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రత్యామ్నాయ పంటలైన కూరగాయలు, పూల మొక్కలు సాగు చేసుకోవాలని సూచించారు. కౌడిపల్లి, చేగుంట, తూప్రాన్ లో కొందరు రైతులు ఆ దిశగా సాగు చేస్తున్నారని పేర్కొన్నారు.మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరలో ఉంది కనుక మార్కెట్ చేసుకోవడానికి సులువుగా ఉంటుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "రైతు వారోత్సవాలు--2026" కార్యక్రమాన్ని జిల్లాలో మే 04 నుండి మే 09 వరకు అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, రైతు వేదికలు, క్లస్టర్ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ప్రజాభిమానాన్ని పొందేలా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఉత్పత్తి వ్యయాల పెరుగుదల, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ పద్ధతులు అవలంబించడం అత్యవసరమని తెలిపారు. అందుకోసం రైతు వారోత్సవాల ద్వారా ప్రతి రైతుకు నేరుగా చేరుకుని, క్షేత్రస్థాయిలో సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను కోరారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో ఒక్క రైతు కూడా మిగలకుండా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, రైతు వేదికలను కేంద్రబిందువుగా చేసుకుని రైతులతో ముఖాముఖి సమావేశాలు, క్షేత్ర ప్రదర్శనలు, సాంకేతిక సదస్సులు, ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్,స్థానిక వ్యవసాయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు పశుగ్రాసాన్ని గోశాలకు తరలించండి

## పశు గ్రాసాన్ని కాల్చి పర్యావరణాన్ని పాడుచెయ్యొద్దు - శ్రీ కృష్ణ గోశాల ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 04**
మండలంలోని రైతులు వరికోసిన పొలాలను తగులబెట్టవద్దని పశుగ్రాసం కోసం మండల కేంద్రంలో ని గోశాలకు తరలించండని శ్రీకృష్ణ గోశాల ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు కొందరు రైతులు వరిగడ్డిని తగులబెడుతూ పర్యావరణానికి హాని చేస్తున్నారని అలా చేయకుండా మూగ జీవులయిన గోవులకు ఆహారంగా పంపిస్తే పర్యావరణ పరిరక్షణ తో పాటు గోసంపదను పెంపొందించిన వారమవుతామని తద్వారా గోపేడ, గోమూత్రం తో పంచగవ్యం లాంటిసేంద్రియ ఎరువుల వాడకం పెరిగి భూసారంతోపాటు ఆరోగ్యకరమయిన ,విశారహిత ఆహారం పొందే వీలుంటుందని పేర్కొన్నారు .కావున రైతులు సాధ్యమైనంత వరకు వరి గడ్డిని



గోశాలకు తరలించాలని కోరారు.సోమవారం రోజున గోశాలకు అనంతారం గ్రామానికి చెందిన జక్కుల స్వామి 30 గడ్డి కట్టలు,వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన మీసాల మీనయ్య 30 కట్టలు,వంతడుపుల గ్రామానికి చెందిన చింతలపల్లి రాజిరెడ్డి 50 కట్టలు,అదే గ్రామానికి చెందిన హన్మాండ్ల చెలుమా రెడ్డి 32 గడ్డికట్టల పశుగ్రాసాన్ని గోశాలకు తీసుకురావడం జరిగినదని ఆ రైతులను ఈ సందర్భంగా అభినందించడం జరిగినది.వీరిని ఆదర్శంగా తీసుకొని రైతులు సేవాభావంతో పశుగ్రాసాన్ని తీసుకురావాలని హరికృష్ణా రెడ్డి కోరారు.హరికృష్ణా రెడ్డి వెంట నారెడ్డి మహేందర్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు ఉన్నారు..

# బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే మే 04**
భారతీయ జనతా పార్టీ కొడకండ్ల మండల శాఖ అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల ఎన్నికలలో బిజెపి విజయం సాధించినందుకు కొడకండ్ల చౌరస్తా కేంద్రంలో బాణసంచా కాల్చి సీట్లు పంచి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అసెంబ్లీ కో కన్వీనర్ కోటేశ్వర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఐదు రాష్ట్ర ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాలలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో పాటు మిగిలిన రాష్ట్రాలలో ఓట్ షేర్ పెంచుకోవడంతో పాటు ఓ బలమైన పార్టీగా ఎదిగిందని అన్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వంలో హిందువులపై జరిగిన దాడులను దృష్ట్యా ఈసారి కచ్చితంగా భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసిన సంకల్పం తీసుకొని నరేంద్ర మోడీ, అమిత్ షా చరిష్మాతో పశ్చిమ బెంగాల్లో నేడు కాషాయ జెండా ఎగరేయడం జరిగిందని అన్నారు. ఇదే ఉత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోడపల్లి సోమన్న, రాయరపు కన్నయ్య,ముంజాల,శ్రీనివాస్, బెల్లంకొండ ఉపేందర్, మేటి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శులు దామర ఆంజనేయులు, ఉప్పల మహేష్ మండల నాయకులు సాయి దుర్గ, రామకృష్ణ ,బోయిని కమలాకర్ ,రాపోలు ఉమేష్, మసరం ఉపేందర్ ,అజయ్ నాయక్, వల్లపు మహేష్, నవీన్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి హై స్కూల్ ఘన విజయం

## 10వ తరగతిలో 98% ఉత్తీర్ణత

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాణించిన విద్యార్థులు

**మణుగూరు,మే 04(మీడియా టుడే):**



మణుగూరు పివి కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఈ సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అద్భుత ఫలితాలను నమోదు చేసింది. మొత్తం 56 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 98 శాతం మంది ఉత్తీర్ణత సాధించడం విశేషం.ఇందులో పదిమందికి పైగా విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి, మణుగూరు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఈ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది.అకాడమిక్ ఫలితాలతో పాటు సహ పాఠ్య కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు రాణిస్తున్నారు. ఎన్ సి సి ,స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరిన విద్యార్థులు ఎన్ సి సి 'ఏ' సర్టిఫికెట్ సాధించి, పాలిటెక్నిక్ ప్రవేశాల్లో ప్రత్యేక రాయితీలు పొందుతున్నారు.క్రీడారంగంలోనూ ఈ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికవడం గర్వకారణంగా నిలిచింది.ఇక జాతీయ స్థాయి సైన్స్ ఒలింపియాడ్‌లో పాఠశాల విద్యార్థి కేతన్ శశి సహదేవ్ కుమార్ ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్‌తో పాటు ల్యాప్‌టాప్ గెలుచుకుని సింగరేణికి జాతీయ స్థాయిలో ఖ్యాతి తీసుకువచ్చాడు.ఈ విజయాల వెనుక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఆర్. కళ్యాణి నాయకత్వం, అలాగే 20 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన ఉపాధ్యాయుల కృషి కీలకంగా నిలిచింది.

# ప్రజావాణికి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

**ఇబ్రహీంపట్నం, మే 4(మీడియా టుడే)**



ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (41) ఫిర్యాదులు అందాయి. నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 4**



ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజావాణి హాల్లో ప్రజలనుంచి వినతులను స్వీకరించారు.ఆర్డీవో స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు .ఆర్డీవో మెదక్ లో -9 ఆర్డీవో తూప్రాన్ 2ఆర్డీవో నర్సాపూర్ లో 2 దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్లో 45 దరఖాస్తులు స్వీకరించారు.పెన్షన్లు 15, ధరణి 15, ఇతర 15 దరఖాస్తుల స్వీకరించారు. తక్షణమే దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# మొక్కజొన్న పంటలో మోసం

**దిగుబడి లేక రైతులు అప్పుల ఊబిలో**

**మూడుగ్రామాల్లో వందల ఎకరాలు నష్టపోయిన రైతులు**


**నష్టపరిహారం కోసం అధికారుల వద్ద మొర**



**మణుగూరు,మే 04(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని అన్నారం, బెస్తగూడెం, కమలాపురం గ్రామాల్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. సుమారు 200--300 ఎకరాల్లో సాగు చేసిన పంట ఆశించిన విధంగా దిగుబడి ఇవ్వకపోవడంతో రైతులు ఆర్థికంగా కుదేలయ్యారు.మొక్కజొన్న ఆర్గనైజర్‌లు ఎకరానికి 3 నుంచి 4 టన్నుల దిగుబడి వస్తుందని హామీ ఇచ్చినా, వాస్తవంగా ఎకరానికి టన్ను లేదా అంతకంటే తక్కువ దిగుబడి మాత్రమే రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.గత సంవత్సరం కూడా ఇదే పరిస్థితి ఏర్పడగా, అప్పట్లో ఇన్సూరెన్స్ ద్వారా ఎకరానికి రూ.80 వేల వరకు నష్టపరిహారం లభించింది. అయితే ఈ సంవత్సరం కూడా అదే హామీలు ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం నష్టపరిహారం విషయంలో ఆర్గనైజర్‌లు, సూపర్వైజర్‌లు బాధ్యత వహించకుండా తప్పించుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.పంట ఇన్సూరెన్స్ పేరుతో రైతుల ఆధార్, బ్యాంక్, పాన్ వివరాలు సేకరించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం ఆందోళన కలిగిస్తోంది.ఇదిలా ఉండగా, సంబంధిత ఆర్గనైజర్‌లు రైతులతో మాట్లాడతామని పలుమార్లు హామీ ఇచ్చినా, ఇప్పటివరకు గ్రామాలకు రాకపోవడం అసంతృప్తిని మరింత పెంచింది.ఈ నేపథ్యంలో నష్టపోయిన రైతులు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్, మణుగూరు వ్యవసాయ అధికారులకు విన్నపత్రాలు సమర్పించి న్యాయం చేయాలని కోరారు.మేమంతా కౌలు రైతులమే... అప్పుల పాలయ్యాం. వెంటనే నష్టపరిహారం ఇవ్వాలి అని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చిట్యాల లోఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఐదో వార్షికోత్సవ వేడుకలు

## తెలంగాణ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె లక్ష్మణరావుగౌడ్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 4:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలం కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఐదో వార్షికోత్సవ నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్చిట్యాల మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఐదో వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మన కుల దైవం రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు చిట్యాల గౌడ కుటుంబాలు అందరికీ ఉండాలని కోరుకుంటూ హైదరాబాదులో మూడు గౌడ హాస్టల్లు నడిపిస్తున్నామని మన గ్రామాల నుండి పేద విద్యార్థులు ఎవరైనా వస్తే వాళ్లకు సగం డబ్బులకే హాస్టల్ వసతి కల్పిస్తామని యాదగిరి గుట్టలో మన గౌడనుల కొరకు మూడు కోట్లతో గౌడ సత్రాన్ని నిర్మించామని కొమురవెల్లి లో రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ చో రు వతోలిగౌడ సత్రం" నిర్మిస్తున్నామని తెలియజేశారు గౌడ్ అన్నలకు వచ్చే ఎక్సగ్రెసియా గురించి ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి తో చర్చిస్తున్నామని వారు తెలియజేశారు.మన కులస్తులందరూ ఐక్యంగా ఉంటే దేన్నైనా సాధించవచ్చు అని ఇప్పుడు బోనాల కాడికి వచ్చిన జనాన్ని బట్టి తెలుస్తుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ఏరుకొండ సంపత్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, మాజీ జెడ్పీటిసి కంకటి రాజవీర్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శి మామిండ్ల శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు తదుక సుధాకర్ గౌడ్,బుర్ర రమేష్ గౌడ్, చిట్యాల హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతిగోపి గౌడ్,పెరుమాండ్ల తిరుపతి గౌడ్, జిల్లా నాయకులు ముత్య ల రాజబాబు గౌడ్, జిల్లానాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గట్టు రమేష్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, స్టేట్ జైన్ ట్ సెక్రటరీ కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు జెర్రీ పోతుల వెంకన్న గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గడ్డరాజుగౌడ్, జనగాం జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీనివాస్ గౌడ్, ములుగుజిల్లా అధ్యక్షులుచిట్యాల సొసైటీ అధ్యక్షులు బుర్ర లక్మాన్ గౌడ్,సొసైటీఉపాధ్యక్షులు పెరుమాండ్ల రాజు గౌడ్, డైరెక్టర్లుఉపసర్పచ్ బుర్ర వెంకటేశం గౌడ్,గౌడ కుల బాంధవులు, గౌడమాహిల మానులు గౌడ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## నిర్ణీత గడువులోగా ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 04**
ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా అత్యంత ప్రాధాన్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆశతో కార్యాలయానికి వస్తారని, వారి అర్జీలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు.ప్రతి దరఖాస్తును సునిశితంగా పరిశీలించి శాఖల వారీగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పింఛన్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, భూమికి సంబంధించిన సమస్యలపైనే అధికంగా వినతులు నమోదయ్యాయని వెల్లడించారు. అందిన అర్జీలను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల విజయోత్సవ ర్యాలీ

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మే 04**



భారత దేశంలోని మూడు రాష్ట్రాలైన టువంటి పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాలలో భారీ మెజార్టీతో భారతీయ జనతా పార్టీ గెలుపొందిన సందర్భంగా కీసర డివిజన్లోని ప్రధాన కూడలిలో బాణసంచా కాల్చి కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డి , మేడ్చల్ రూరల్ జిల్లా సెక్రెటరీ బోడ శ్రీనివాసరావు , గుండెబోయిన ఐలయ్య యాదవ్, జిల్లా బీసీ మోర్చా నాయకులు దోబ్బల శ్రీశైలం, మహిళా మోర్చా అధ్యక్షురాలు శాలిని, ప్రధాన కార్యదర్శి ఉమారెడ్డి, ఏలూరు సత్యనారాయణ, అబ్రబోయిన జంగాలు, ఎల్ఐసి సత్యం, దుర్గం వేణు యాదవ్, బూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, చంద్రమౌళి చారి, చిక్కుడు సత్యనారాయణ, పెద్దులు, శ్రీనివాస్ యాదవ్, మురళి, బత్తుల కుమార్, నాగర్జున,పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. ఈ నెల 10 న పేరెడ్ గ్రౌండ్లో జరగబోయే మోడీ బహిరంగ సభకు ఈరోజు కీసర మార్కెట్లో మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో కీసర మార్కెట్లో ప్రతి ఒక్కరిని కలిసి ప్రచారం చేయడం జరిగింది. కీసర మండలం నుండి భారీ ఎత్తున మహిళలు అదేవిధంగా పెద్దలు కులమతాలకు అతీతంగా పాల్గొనాలని సీనియర్ నాయకులు తెలియజేశారు.

## రహదారి విస్తరణ బాధితులు ఆందోళన చెందవద్దు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 4, 2026:**
జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా ప్రజల సౌకర్యార్థం చేపట్టిన రహదారి విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనల ప్రకారం 55 అడుగుల విస్తీర్ణంతో రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని, నష్టపోయిన ఇండ్ల యజమానులు ఆందోళన చెందొద్దని తెలిపారు. నష్టపోయిన దుకాణ బాధితులకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్మించే కమర్షియల్ కాంప్లెక్స్ లో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇతర ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు మున్సిపల్ కార్యాలయం నుండి అందిన నోటీసులో పొందుపరచబడిన ధ్రువపత్రాలను సమర్పించినట్లయితే టి.డి.ఆర్.లో రాష్ట్రం లో ఎక్కడైన వెసులుబాటు కల్పించడం జరుగుతుందని తెలిపారు. దశల వారీగా రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, రహదారి విస్తరణ ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తొలుగుతాయని, అత్యవసర సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. సంబంధిత అధికారులు ప్రజలకు ముందస్తు సమాచారం అందిస్తూ పారదర్శకంగా పనులు చేపట్టాలని, రహదారి విస్తరణలో ప్రజలు, వ్యాపారస్తులు అధికారులకు సహకరించాలని తెలిపారు.

## జిల్లా కలెక్టర్, ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 04**



ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ తన్వీర్ అహ్మద్ మరియు కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అభివృద్ధి, రైతులకు అందించే సేవలు, మార్కెట్ యార్డు సౌకర్యాల మెరుగుదలపై చర్చించారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నవీన్ రెడ్డి, ప్రభాకర్, ఉష్కెం గణేష్, రావుల సోమన్న యాదవ్, ముదెల పోషెట్టి, తాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా యాసంగి వారి ధాన్యము కొనుగోలు చేపట్టాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే:04**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు యాసంగి వరి ధాన్యము కొనుగోలు చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తశ్రీ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివారయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిలా శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టిఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషన్ ఇలంబర్తి తో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి విడియో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్టంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పలిన్ కవర్లు, అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తున్నందున రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రాంతంలో ఉంచుకోవాలన్నారు. గాలులకు టార్పాలిన్ కవర్లు ఎగిరి పోతున్నాయని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియ జేయలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, షామియానా, ఓ ఆర్ ఎస్, ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైచర్ యంత్రాలు ఆటో మేటిక్ ప్యాడి క్లెనర్ లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలన్నారు. ఎక్కడ కుడా జాప్యం, చేయకుడదన్నారు. హమిలిలు, వాహనాల కొరత రాకుండా సర్దుబాటు చేసుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలకు గ్రామ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పర్య వేక్షించాలన్నారు. మే నెల చివరి కల్లా 80% ధాన్యము కొనుగోళ్ళు పూర్తి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని విడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొనుగోలు కేంద్రంలో మైచర్ యంత్రం, ఆటో మేటిక్ ప్యాడి క్లేనర్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 100 చొప్పున టార్పలిన్ కవరు అందించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హమాలీల కొరత, వాహనాల కొరత లేకుండా స్థానికంగా వున్నా హమాలిలను ,వాహానాలను సర్దు బాటు చేసుకోవాలన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చర్యలు తిసుకుంటామన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఎక్కడ కుడా జాప్యం జరుగకూడదన్నారు. సమన్వయంతో పని చేసి యాసంగి వరి ధాన్యం కొనుగోలు పూర్తీ చేయాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం వహించాకుడదన్నారుఈ విడియో కాన్ఫరెన్స్ లో రవాణశాఖ మార్కెటింగ్ శాఖ , పౌర సరఫరాల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ విధానంలో ప్రతి ఒక్కరు జనగణన స్వీయ నమోదు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే 4**
డిజిటల్ విధానంలో ప్రతి ఒక్కరు జనగణన స్వీయ నమోదు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జనగణన స్వీయ నమోదుపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జనగణన స్వీయ నమోదు చాలా తక్కువగా ఉందని ప్రతి శాఖ అధికారులు, వారి సిబ్బంది, కుటుంబ సభ్యులు స్వీయ గణన చేయాలని ఆదేశించారు.జిల్లాలో గత నెల 26వ తేదీ నుండి జనగణన స్వీయ నమోదు ప్రారంభం అయిందని, మే10వతేదివరకుజరుగుతుందని తెలిపారు. పాత్రికేయులు, ప్రజలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలల్లో పని చేస్తున్న సిబ్బంది అలాగే సింగరేణి, జెన్కో తదితర పరిశ్రమల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు తప్పని సరిగా నమోదు కావాలని తెలిపారు. ప్రతి శాఖ నుండి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. స్వీయ గణన నమోదుకు ఫ్లైజూం:// ఒవ.ఎవఅంబం.గ్రశీజ.ఱఅ లో వివరాలు నమోదు చేసి వచ్చిన ఐడి నంబర్ ను జాగ్రత్తగా భద్ర పరచాలని, మే 10వ తేదితో ఆన్లైన్ ద్వారా నమోదు ముగిసిన తదుపరి మే11తరువాత ఇంటింటికి వచ్చే గణన అధికారికి సెల్ఫ్ ఎన్యూమ రేషన్ ఐడి చూపి అప్రూవ్ చేసుకోవాలని అన్నారు. ఆన్లైన్ లో నమోదు చేయడం వల్ల జనగణన సులభం అవుతుందని ప్రజలు తప్పని సరిగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. అధికారులు వారి వారి శాఖ పరిధిలోకి వచ్చే ప్రతి ఒక్కరికి అవగహన కల్పించి నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సీపీఓ జవహర్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 7న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘనపూర్ (స్టేషన్) పర్యటన

**దాదాపు రూ. 50 కోట్లతో 7 విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవం**

**శంకుస్థాపనలు చేయనున్న డిప్యూటీ సీఎం -పల్లగుట్టలో 5 వేల మందితో బహిరంగ సభ ఏర్పాటు**

**సభ ఏర్పాటుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలి -అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సభను విజయవంతంగా నిర్వహించాలి**

**ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ మే 04, మీడియా టుడే న్యూస్:-**
ఈ నెల 7వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘనపూర్ (స్టేషన్) పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ లతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరిలి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పర్యటనపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు మాట్లాడుతూ ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని వేలేరు మండలం, పీచర గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన 132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని, చిల్పూర్ మండలం, కొండాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, జఫర్గడ్ మండలం, సాగరం గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రఘునాథపల్లి మండలం, కుర్చపల్లి గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రాలను ప్రారంభించనున్నారన్నారు. చిల్పూర్ మండలంలో 33/11 కేవీ లింగంపల్లి, పల్లగుట్ట, నష్కల్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేయనున్నారన్నారు .నియోజకవర్గంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఈ ఉప కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.డిప్యూటీ సీఎం పర్యటనకు సంబంధించి శిలాఫలకాల ఏర్పాటు, విద్యుత్, తాగునీరు, సభా ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూడాలన్నారు.పలు మోడల్ స్టాళ్లను ఏర్పాటు చేసి రైతులు, మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు తమ ఉత్పత్తులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన వాటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, సంబంధిత లబ్ధిదారులు సిద్ధంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా అన్ని కార్యక్రమాలు సమయపాలనతో నిర్వహించాలన్నారు.అదే విధంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పర్యటనలో భాగంగా ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో ఘనపూర్ (స్టేషన్) వెంకన్న, డీపీఓ అంబికా సోనీ, జెడ్పీ సీఈవో రంగా రావు, ఏబీసీడీఓ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, విద్యుత్ శాఖ అధికారి సంపత్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి పరీక్షలు తప్పనిసరి

**వరి పంట తరువాత పప్పు ధాన్యాలను పండించాలి**

**రైతు వారోత్సవాల సందర్భంగా అవగాహన సమావేశం ఘనంగా నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ మే 04, మీడియా టుడే న్యూస్:-**
రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రోత్సాహం, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సోమవారం, జనగామ మండలంలోని చౌడారం గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు సంక్షేమ వారోత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేల పరిరక్షణ అతి ముఖ్యమని, వరి పంట తరువాత తప్పకుండా పప్పు ధాన్యాలను పండించాలన్నారు.ప్రతి రైతు తమ భూమిలో మట్టి పరీక్షలు చేయించుకోవాలన్నారు. రైతులు తమ భూమి సారాన్ని తెలుసుకోవడానికి తప్పనిసరిగా నేల పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నేల ఆరోగ్య కార్డుల ద్వారా భూమిలో నత్రజని, భాస్వరం, పొటాష్ మరియు సూక్ష్మ పోషకాల స్థితిని తెలుసుకుని, అవసరమైన ఎరువులను సరైన మోతాదులో వినియోగిస్తే సాగు ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరుగుతాయని తెలిపారు.భూసార పరిరక్షణలో భాగంగా సేంద్రీయ ఎరువులు, పచ్చి ఎరువులు, బయో ఫర్టిలైజర్ల వినియోగాన్ని పెంచాలని రైతులకు పిలుపునిచ్చారు.నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం మీద వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు.వివిధ రైతులకు మట్టి హెల్త్ కార్డును కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. అనంతరం ఏఈఓలు రాజేష్, అనిల్ రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి సాంకేతిక సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ అనితా, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి రమాకాంత్,చీటకోడూరు సర్పంచ్ యాదగిరి, చౌడారం ఉప సర్పంచ్ ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ,అటవీ భూముల సరిహద్దు సమస్యలను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా (మీడియా టుడే ) మే 4**
రెవెన్యూ,అటవీ భూముల సరిహద్దు సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్,అటవీ,సివిల్ సప్లై,హౌసింగ్, రెవెన్యూ,మిషన్ భగీరథ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. రెవెన్యూ,అటవీ భూముల సరిహద్దు సమస్యలను పరిష్కరించాలని,



ధాన్యాంకోనుగోలు లో లోడింగ్ అన్ లోడింగ్ పక్రియ త్వరగా పూర్తి చేయాలని, వేసవిలో త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని తెలుసుకున్నారు. త్వరగా నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేపట్టాలని ఆదేశించారు. సాదా బైనామాలు పరిశీలించాలని, జనగణన ప్రక్రియలో ప్రజలను భాగస్వామ్యం , స్వీయ గణనలో అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. సంక్షేమ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తరించాలని సభ్యత్వం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి జోజీ, ఆర్డీవోలు తాసిల్దార్లు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలి

**లారీలు,గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా చూడాలి తూకంలో మిల్లర్ల మోసాన్ని అరికట్టాలి. - సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు , చిన్న పాక లక్ష్మీనారాయణ**



**నిడమనూరు మండలం నల్లగొండ జిల్లా 04/05/26 మీడియా టు డే**
అకాల వర్షం వలన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి,లారీలు గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా చూడాలని,తూకంలో మిల్లర్ల మోసాన్ని అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం నిడమనూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో వేంపాడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం ,రైతు సంఘాల ప్రతినిధి బృందం రైతులతో కలిసి పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన రైతుకు కొనుగోలు కేంద్రాలలో కూడా అన్యాయాన్నికి గురకావడం ఏంటని ప్రశ్నించారు.మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని పంపడానికి లారీలు లేవనే సాకుతో రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలలో రైతులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.మిల్లర్స్ దగ్గరికి చేరుకున్న ధాన్యాన్ని క్వింటా కు రెండు నుండి నాలుగు కేజీలు తరువు తీస్తున్నారని మిల్లు యజమానులపై చర్య తీసుకోవాలని, సంబంధిత అధికారులు నీమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, అధికారులు జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు జరిగేటట్లు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ప్రశ్నిస్తే తాలుందని నూకలు అవుతున్నాయని రకరకాల కారణాలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మాట్లాడుతూ వ్యాపారులు గ్రామాల్లో రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేసి మార్కెట్లో రైతుల పేరుతో అమ్ముతున్నారని వీరికి మాత్రం లారీలు గన్ని బ్యాగ్స్, పుష్కలంగా అందుతున్నాయని విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు కూడా లేవని,సొసైటీ అధికారులు రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని రైతన్న ఆదుకోవడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంట కొనక పోవడంతో ఈదురు గాలులు వర్షాలు వచ్చి రైతులు భారీ స్థాయిలో నష్టపోయే పరిస్థితి దాతరించిందని పెట్టిన పెట్టుబడులు వెళ్లక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కోసం కూడా రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. మాది రైతు ప్రభుత్వం ప్రతి గింజ కొంటాం అని గొప్పలు పలికే సర్కారుకు రైతుల సమస్యలు అర్థం కావడం లేదా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు లో జరుగుతున్న జాప్యం, రైతులను మోసం చేస్తున్న విధానానికి వ్యతిరేకంగా ఈనెల 11న జరిగే కలెక్టరేట్ ధర్నాకు రైతాంగం పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, రైతు సంఘం జిల్లా నాయకులు నల్లబోతు సోమయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆకారపు నరేష్, మల్లికంటి చంద్రశేఖర్, వెంపటి మహేష్, వింజమూరి పుల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు

# మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయం

**- నర్సంపేటలో సంబరాలు**

**వరంగల్ జిల్లా బ్యూరో మే 04,మీడియా టుడే.**
మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా నర్సంపేట పట్టణంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో పట్టణంలోని చౌరస్తాలో బాణసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. “సబ్ కా సాత్, సబ్ కా వికాస్” నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ప్రజలు మరోసారి బీజేపీపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారని నాయకులు తెలిపారు.అలాగే, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గంగిడి మహేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయకర్, ఉపాధ్యక్షులు కొంకీస విగ్నేష్ గౌడ్, ఠాకూర్ ప్రత్యక్ష సింగ్, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, ఆడెపు చందు, అశోక్, తప్పెట్ల సతీష్, అబ్బరబోయిన రాజు, వాసుదేవ్, బానోత్ రమేష్, బానోత్ రాజేందర్, సామల ప్రవీణ్ కుమార్, వలస సంతోష్, సీనియర్ నాయకులు పోనుగోటి రవీంద్ర చారి, యువ మోర్చా నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరగాలి

**- నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 04**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు అందిస్తూ ధాన్యం వర్షాల వల్ల దెబ్బతినకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ధాన్యపు సంచుల నిల్వ కోసం తగిన స్థలాలను ముందుగానే గుర్తించాలని, తూకం పూర్తయిన ధాన్యపు సంచులను వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు .అంతకుముందు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటర్ ప్రొజెనీ మ్యాపింగ్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా మ్యాపింగ్ పురోగతిని పరిశీలించిన కలెక్టర్, ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. బీఎల్వోలు మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు చొరవ చూపాలని తెలిపారు.సూపర్వైజర్లు, తహసీల్దార్లు మ్యాపింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు, స్థానిక అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. అనంతరం జనగణన ప్రక్రియకు సంబంధించిన బ్యానర్‌ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యాణి, ఖానాపూర్ ఈఆర్ఓ గంగాధర్, రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వీఐపీ పేర్లతో ఐపీఎల్ టికెట్ల దందా!

**నకిలీ లెటర్‌హెడ్లు, సంతకాలతో భారీ మోసం - ముగ్గురు అరెస్ట్**

**ఉప్పల్, మే 4 (మీడియా టుడే ప్రతినిధి):**
ఐపీఎల్ మ్యాచ్‌ల టికెట్లను అధిక ధరలకు విక్రయిస్తూ, వీఐపీ పేర్లతో నకిలీ లెటర్‌హెడ్లు సృష్టించి మోసాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. మే 3న మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసులు టికెట్లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారన్న సమాచారం అందుకున్నారు. వెంటనే స్టేడియం పార్కింగ్ ప్రాంతానికి చేరుకుని అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద మరియు వాహనంలో జరిపిన తనిఖీల్లో ఐపీఎల్ కంప్లిమెంటరీ టికెట్లు, నకిలీ లెటర్‌హెడ్లు లభించాయి.



**నకిలీ లెటర్‌హెడ్లతో మోసం**
దర్యాప్తులో నిందితులు న్యాయమూర్తులు, మంత్రులు, గవర్నర్లు వంటి ప్రముఖుల పేర్లతో నకిలీ లెటర్‌హెడ్లు తయారు చేసి క్రికెట్ సంఘాలకు సమర్పించి అధిక విలువైన టికెట్లు పొందినట్లు బయటపడింది. అనంతరం వాటిని అధిక ధరలకు విక్రయించి అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**అరెస్ట్ చేసిన నిందితులు.**
గట్టమనేని అశోక్ (25), కంకనాల దినేష్ (25), సింగమనేని వేణుమాధవ్ (26)లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు ప్రకాశం జిల్లా వాసులని తెలిపారు.

**పరారీలో ముగ్గురు...!!**
ఈ కేసులో చెన్నైకు చెందిన ఆశిష్, సెంథిల్, తంసిల్ పరారీలో ఉన్నారని పోలీసులు పేర్కొన్నారు. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

**స్వాధీనం చేసిన వస్తువులు...!!**
మహేంద్ర థార్ వాహనం, ఐదు ఐపీఎల్ టికెట్లు (ప్రతి ఒక్కటి రూ.22,000), ఐదు మొబైల్ ఫోన్లు, ఐదు నకిలీ లెటర్‌హెడ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసుల కృషితో ఛేదన.**
ఈ కేసును మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో డీసీపీలు, ఏసీపీలు, ఉప్పల్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో ఛేదించినట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు వెల్లడించారు.

# ఉప్పల్ డివిజన్ బీజేపీ సంబరాలు

**మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయంపై పటాకులు**

**-- మిఠాయిల పంపిణీ**

**ఉప్పల్, మే 4 (మీడియా టుడే ప్రతినిధి):**
పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన విజయాల సందర్భంగా ఉప్పల్ డివిజన్ బీజేవైఎం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఈ విజయాన్ని పార్టీ బలం పెరిగిన సంకేతంగా నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పటాకులు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యకర్తలు, నాయకులు విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర అధ్యక్షత వహించారు. బీజేవైఎం అధ్యక్షులు ఆడెపు రమేష్, సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి, బలవంత చారి పాల్గొన్నారు. డివిజన్ ప్రధాన కార్యదర్శులు తీగ విఠల్ రావు ముదిరాజ్, నామ శ్రవణ్, కోశాధికారి దువ్వల రమేష్ పాల్గొన్నారు.అలాగే ఉపాధ్యక్షురాలు నామా అనిత, సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఫకీర్ నర్సిరెడ్డ, వెండి శ్రీనివాస్, ఆకుల రిషికేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ, దళిత మోర్చా అధ్యక్షులు బాజా జయరాం పాల్గొన్నారు. యువమోర్చా, మహిళా నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బ్రహ్మాపూర్ కాలనీలో సీసీ కెమెరాల అవగాహన కార్యక్రమం

**భద్రతే ప్రధాన లక్ష్యం -- ప్రజలకు సూచించిన పోలీసు అధికారులు**



**ఉప్పల్, మే 4 (మీడియా టుడే ప్రతినిధి):**
మల్లాపూర్ పరిధిలోని బ్రహ్మాపూర్ కాలనీలో సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మాన్‌సింగ్, ఎస్ఐ మైబెల్లీ హాజరయ్యారు.ప్రజలు తమ భద్రత కోసం తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. కాలనీలో నేరాలను తగ్గించడంలో, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.అలాగే, భవిష్యత్తులో కాలనీ భద్రతను మరింత మెరుగుపరచడానికి పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలను కూడా ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కాలనీ పెద్దలు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేశారు. భద్రత విషయంలో పోలీసులకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# వైద్య రంగానికి ఎక్కువ ప్రోత్సాహం అవసరం

**- అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి**

**- వైద్యుడు కనిపించే దేవుడు’**

**- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

**- వైద్యులు పరిశోధనలతో వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి**

**- కాలోజి నారాయణ హెల్త్ యూనివర్సిటీ వీసి రమేష్ రెడ్డి**




**చేవెళ్ల, మే 4(మీడియా టుడే):**
ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగానికి మరింత సహకారం అందించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి సూచించారు. చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్, వైద్య కళాశాలలో నిర్వహించిన ట్రోయ్ జియాంజ్ బ్యాచ్--2020 గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా, ప్రముఖ పారిశ్రామికవేత్త అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వీసి రమేష్ రెడ్డి ఎస్సార్ యూనివర్సిటీ వైస్ చైర్మన్ వరద రెడ్డి చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి వెలిగించి, విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో 140 కోట్ల జనాభాకు సరిపడా వైద్య సదుపాయాలు లేవని, వైద్య కళాశాలల సంఖ్య కూడా తక్కువగా ఉందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పరిమిత సంఖ్యలోనే పీజీ విద్యార్థులు బయటకు వస్తున్నారని, వైద్య రంగంలో పరిశోధన, నాణ్యత, మందుల తయారీలో ప్రోత్సాహం అవసరమని అన్నారు.డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కరోనా వంటి మహమ్మారులను భారతీయ వైద్యులు సమర్థంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. వైద్యుడు ప్రజలకు కనిపించే దేవుడని, వైద్య విద్యార్థులు ఎల్లప్పుడూ సేవాభావంతో పనిచేయాలని సూచించారు. చేవెళ్లలోని తన ఆసుపత్రి ద్వారా వేలాదిమందికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.కాళోజి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులు నిరంతరం పరిశోధనలపై దృష్టి పెట్టి వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు.మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రపంచ స్థాయి వైద్యులుగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రిన్సిపాల్ జోయా రాణి, సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, పాలనాధిపతి గౌరీ హిందూపూర్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డికి ఘనంగా సన్మానం

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 04**



ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన బోరంచు శ్రీకాంత్ రెడ్డిని ఆదిలాబాద్ జిల్లా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో అధ్యక్షులు నల్లా నారాయణరెడ్డి , ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గోపిడి రాంరెడ్డి, కోశాదికారి కిష్టారెడ్డి, రెడ్డి బంధువులు నవీన్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, అడ్డి ప్రకాష్ రెడ్డి ముడుపు కేదారేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, భూమా రెడ్డి, సురేందర్‌రెడ్డి, పోతారెడ్డి, ప్రమోద్‌రెడ్డి, భోజారెడ్డి, భూపతిరెడ్డి, జలేందర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, సవేన్‌రెడ్డి, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

# నవ లిమిటెడ్ సహకారంతో జోగారావు కాలువ ప్రారంభం

**రైతుల అభివృద్ధికి దోహదం చేసే ప్రాజెక్ట్ ఎమ్మెల్యే కూనంనేని**



**పాల్వంచ ,మే04(మీడియా టుడే):**
నవ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన జోగారావు కాలువను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం మేయర్ ఎమ్ గణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జోగారావు కాలువ ద్వారా పరిసర ప్రాంతాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కాలువను నిర్మించి రైతులకు అంకితం చేయడంలో నవ లిమిటెడ్ సంస్థ చూపిన చొరవ ప్రశంసనీయమన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి ద్వారా రైతుల జీవనోపాధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు.అధికారులు మాట్లాడుతూ, ఈ కాలువ ద్వారా సాగునీరు అందుబాటులోకి రావడంతో రైతులు పలు పంటలను సాగు చేసే అవకాశం కలుగుతుందని, భూగర్భ జలాలపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని తెలిపారు.రైతుల ఆదాయం పెరగడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ భాగం రామారావు, డీజీఎం శ్రీకాంత్, సిఎస్ఆర్ మేనేజర్ సి హెచ్ శ్రీనివాస్ రావు, సివిల్ ఇంజనీర్ కరుణాకర్, షాబీర్ పాషా, డిప్యూటీ మేయర్ లలిత కుమారి,మున్సిపల్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ ప్రసాద్, కార్పొరేటర్లు, రైతులు, సిఎస్ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103